## టీచర్ ట్రైనింగ్, స్కిల్ కోర్సుల్లో మహిళలకు ఆన్‌లైన్ శిక్షణ

కాచిగూడ,డిసెంబర్ 16: కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో మహిళలకు ఉపాధి అవకాశాలు గల పలు కోర్సులకు తెలంగాణ వ్యాప్తంగా ఆన్‌లైన్ శిక్షణ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నేషనల్ స్కిల్ అకాడమీ డైరెక్టర్ వెంకటరెడ్డి తెలిపారు.మంగళవారం కాచిగూడలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అమోదించిన స్కిల్ డెవలప్‌మెంట్, కంప్యూటర్ టీచర్ ట్రైనింగ్ కోర్సు, ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ కోర్సు, మాంటిస్సోరి టీచర్ ట్రైనింగ్ కోర్సు, నర్సరీ టీచర్ ట్రైనింగ్ కోర్సుల్లో యువతులు, మహిళలకు ఆన్‌లైన్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.


# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail:netinijam93@gmail.com


### చురక

సాహిత్యం కళలన్ని
సర్వాంతర్యాములు
పువ్వోలే పరిమళాలు
పంచు పురోగాములు
వాటి సృష్టి కర్తలపై
వివాదాల జల్లేలా
అస్తిత్వం ముద్రలతో
అడ్డంకుల ముళ్లేలా



-వేల్పుల నారాయణ
9440433475


హైదరాబాద్ బుధవారం 17-12-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93 Postal No.HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-500 001. సంపుటి :32 సంచిక:105 పేజీలు:6 వెల: రూ.1/-


## పోలీసుల అదుపులో మావోయిస్టు అధినేత..

ఆదిలాబాద్, డిసెంబర్ 16: మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే అనేక మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో మృతిచెందగా.. భారీ సంఖ్యలో మావోలు లొంగిపోయారు. ఇప్పుడు తాజాగా మావోయిస్టు కీలక నేత పోలీసులకు చిక్కినట్లు తెలుస్తోంది. మావోయిస్టు అధినేత చొక్కరావును పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈరోజు (మంగళవారం) ఆదిలాబాద్ జిల్లాలోని సిర్పూర్ (యూ)లో 15 మంది మావోయిస్టులు పోలీ సులకు చిక్కారు. పట్టుబడ్డ వారిలో 9 మంది మహిళలు ఉండగా 7 పురుషులు ఉన్నట్లు సమాచారం.

అలాగే వారిలో మావో అగ్రనేత బడే చొక్కారావు అలియాస్ దామోదర్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వారందనీ హైదరాబాద్ డీజీపీ కార్యాలయానికి తరలిస్తున్నారు. మావోయిస్టులు పట్టుబడటంపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## తెలంగాణ టెట్ 2026 పరీక్షల షెడ్యూల్ విడుదల

**– జనవరి 3వ తేదీ నుంచి జనవరి 20వ తేదీ వరకు పరీక్షలు**

హైదరాబాద్ డిసెంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );తెలంగాణ టెట్ 2026 పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. జనవరి 3వ తేదీ నుంచి జనవరి 20వ తేదీ వరకు పరీక్షలు నిర్వహిం చనున్నారు. సీబీటీ విధానం ద్వారా ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు ప్రకటించారు.మొత్తం 9 రోజుల్లో 15 సెషన్లలో ఈ పరీక్షలు జరగనున్నాయి. అభ్యర్థులు ఎక్కువగా ఉండటంతో ప్రతిరోజూ రెండు సెషన్ల చొప్పున పరీక్షలు నిర్వహించనున్నారు.మొదటి సెషన్ ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు, రెండో సెషన్ మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు నిర్వహించనున్నారు. ఆన్‌లైన్‌లో జరిగే ఈ పరీక్షలకు అభ్యర్థులు ముందుగానే హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకుని, పరీక్షా కేంద్రాలకు సరైన సమయానికి చేరుకోవాలని అధికారులు సూచించారు.

## జీహెచ్‌ఎంసి కౌన్సిల్ సమావేశంలో గందరగోళం.. బీజేపీ కార్పొరేటర్ల ఆందోళన..

హైదరాబాద్, డిసెంబర్ 16:ఈ రోజు (మంగళవారం) జీహెచ్‌ఎంసీ ప్రత్యేక కౌన్సిల్ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో ప్రధానంగా వార్డుల పునర్విభజన అంశంపై జరిగింది. జీహెచ్‌ఎంసీ పరిధిలో కొత్తగా విలీనం చేసిన 27 మునిసిపాలిటీలతో పాటు, వార్డుల సంఖ్యను 150 నుంచి 300 వరకు పెంచేందుకు ప్రభుత్వం చేసిన డివిజన్ల డీలిమిటేషన్ పై బీఆర్‌ఎస్, బీజేపీ, ఎంఐఎం కార్పొరేటర్లు, నగరవాసులు తీవ్ర అభ్యంత రాలు చెబుతున్నారు. చర్చలు జరుగుతున్న క్రమంలోనే సభలో ఒక్కసారిగా గందరగోళం చెలరే గింది.

దారుస్సలం లో వార్డుల విభజన చేశారంటూ బీజేపీ కార్పొరేటర్లు చేసిన వ్యా ఖ్యలపై ఎంఐఎం కార్పొరే టర్లు అభ్యంతరం తెలిపారు. దీంతో ఎంఐఎం బీజేపీ కార్పొేంటర్ల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.గెజిటెడ్ పేపర్లను చింపి కౌన్సిల్లో విసురుతూ, మేయర్ పోడియం వద్దకు దూసుకెళ్లారు బీజేపీ కార్పొరేటర్లు. దీంతో బీజేపీ కార్పొరేటర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి గందరగోళం నడుమ పునర్విజనపై కార్పోరేట ర్లు నుంచి వచ్చిన అభిప్రాయా లను, అభ్యంతరాలను ప్రభు త్వానికి నివేదిస్తామని మేయర్ ప్రకటించారు. అనంతరం సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటిం చారు. బీజేపీ కార్పోరేటర్లు కౌన్సి ల్ కార్యాలయం ముందు బైఠా యించి ఆందోళన చేప ట్టారు.

రేవంత్ సర్కార్ ఏంఐఎంకు అనుకూలం గా విభజన చేశారని.. జీహెచ్ ఎంసీ రిలీజ్ చేసిన మ్యాప్ తప్పు ల తడకగా ఉందంటూ ఆం దోళ న చేశారు. దీంతో అక్కడికి భారీ గా పోలీసులు మోహరించారు.

## యూరియా కొనుగోళ్ల కోసం సరికొత్త యాప్: మంత్రి తుమ్మల

హైదరాబాద్, డిసెంబర్ 16:యూరియా కొనుగోళ్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం మొబైల్ యాప్ తీసుకొస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. మంగళవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడుతూ.. రైతు వేదికల ద్వారా మొబైల్ యాప్‌పై రైతుల అభిప్రాయం సేకరించామన్నారు. మొబైల్ యాప్‌పై రైతుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు లేవని తెలిపారు. పత్తి అమ్మకం కోసం రైతులు కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకుంటున్నారని.. అది 100 శాతం సక్సెస్ అయిందన్నారు. రైతులకు స్లాట్ బుకింగ్ సహాయం కోసం రైతు వేదికల వద్ద ఏఈవోలు అందుబాటులో ఉంటారని తెలిపారు.

రాజకీయ పబ్బం కోసం కొంతమంది వ్యక్తులు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. యూరియాను బ్లాక్‌లో పరిశ్రమల అవసరాలకు తరలిస్తున్నారనే ఫిర్యాదులు ప్రభుత్వానికి అందాయన్నారు. యూరియా పక్కదారి పట్టకుండా నేరుగా రైతులకు అందే విధంగా మొబైల్ యాప్ పనిచేస్తుందని తెలిపారు. శాటిలైట్ ద్వారా పంటల సర్వేల కోసం జర్మనీ కంపెనీతో చర్చలు తుది దశలో ఉన్నాయన్నారు.

ఆ అగ్రిమెంట్ కుదిరితే పంట వేసిన భూమికే రైతు భరోసా సహాయం ఇచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. కొండలు, గుట్టలకు భరోసా నిలిపేసి ఆ నిధులను ఫసల్ భీమకి ఉపయోగిస్తే బాగుంటుందని.. త్వరలో వీటిపై కేబినెట్‌లో చర్చలు జరిపి నిర్ణయం తీసుకోబోతున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## కాల్పులకు తెగబడ్డ సాజిద్ అక్రమ్ హైదరాబాద్ వాసి...

### ఆస్ట్రేలియా ఉగ్రదాడిలో కీలక విషయాలు వెలుగులోకి..!

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:ఆస్ట్రేలియాలోని బొండీ బీచ్‌లో జరిగిన ఉగ్రదాడికి సంబంధించి కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. కాల్పులకు తెగబడ్డ ఉగ్రవాది సాజిద్ అక్రమ్‌కు హైదరాబాద్‌తో సంబంధాలు ఉన్నట్లుగా ఆస్ట్రేలియా పోలీసులు గుర్తించారు. అతని దగ్గర హైదరాబాద్ పాన్‌పోర్టు లభ్యమైంది. ఈ నేపథ్యంలో సాజిద్ అక్రమ్ గురించి కీలక విషయాలను తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడించారు.

సాజిద్ అక్రమ్ హైదరాబాద్‌లోనే బీకామ్ పూర్తి చేశాడని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. స్టూడెంట్ వీసాపై 1998 నవంబర్‌లో ఆస్ట్రేలియాకు వెళ్లాడని పేర్కొన్నారు. అక్కడే యూరప్‌లోని ఇటలీకి చెందిన వెనీరా గ్రాసోను వివాహం చేసుకున్నాడని పేర్కొన్నారు. వారికి ఒక కుమారుడు, ఒక కూతురు ఉన్నారని చెప్పారు. ఆస్ట్రేలియా వెళ్లిన తర్వాత 2001లో తన వీసాను పార్టనర్ వీసాగా మార్చుకున్నాడు.. 2002లో రెసిడెంట్ వీసాను పొందినట్లు తెలిసింది. ఇప్పటికీ సాజిద్ ఇండియన్ పాస్‌పోర్టు కలిగి ఉన్నాడని.. అతని పిల్లలు మాత్రం ఆస్ట్రేలియా పౌరసత్వం ఉందని చెప్పారు.

గడిచిన 25 ఏళ్లలో సాజిద్ ఆరుసార్లు మాత్రమే ఇండియాకు వచ్చాడని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. 2017లో తండ్రి చనిపోయిన సమయంలో ఒకసారి హైదరాబాద్ వచ్చి వెళ్లాడని పేర్కొన్నారు. 2022లో హైదరాబాద్‌లోని టోలీచౌకీలో ఉన్న ఆస్తులను అమ్ముకొని వెళ్లినట్లు చెప్పారు. తెలంగాణలో సాజిద్‌పై ఎలాంటి క్రైమ్ రికార్డ్స్ లేవని వెల్లడించారు.

## ప్రధాని మోదీతో భేటీ విషయాలను లీక్ చేసిందెవరు.. కిషన్‌రెడ్డి ఫైర్



న్యూఢిల్లీ, డిసెంబర్ 16: ప్రధానమంత్రి నరేంద్రమోదీతో ఇటీవల తెలంగాణ బీజేపీ నేతలు సమావేశం అయిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో నేతలకు పలు కీలక అంశాలపై ప్రధాని మోదీ దిశానిర్దేశం చేశారు. అయితే ఈ భేటీలో ప్రస్తావించిన విషయాలు బయటకు వచ్చాయి. ఈ విషయంపై ఢిల్లీ వేదికగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు.

ప్రధానమంత్రి నరేంద్రమోదీతో తెలంగాణ బీజేపీ ఎంపీల సమావేశంపై వచ్చిన లీకులపై కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీతో చర్చించిన విషయాలు బయటకు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఎవరో కావాలనే ఈ విషయాలను లీకు చేశారని ఫైర్ అయ్యారు. ఈ సమావేశంలో ప్రస్తావించిన అంశాలను బయటకు చెప్పొద్దని మోదీ చెప్పారని గుర్తుచేశారు కిషన్‌రెడ్డి.

కానీ మీటింగ్‌లో జరిగిన విషయాలను బయటకు ఎవరు ఎందుకు చెప్పారని మండిపడ్డారు. వారెవరో చెబితే వారిపైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధాని మోదీ మీటింగ్‌లో సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలని మాత్రమే చెప్పారని పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీని మరింతగా బలోపేతం చేయాలని మోదీ కోరారని అన్నారు. దక్షిణాది నుంచి ఇప్పటివరకు ఇద్దరు ఉపరాష్ట్రపతులు అయ్యారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు.

ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. ప్రధాని మోదీపై రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలు సరికాదని అన్నారు. ఆయన అనైతికంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ స్థాయిని తగ్గించేలా రాహుల్ వ్యాఖ్యలు ఉన్నాయని మండిపడ్డారు. రాహుల్‌గాంధీ విపక్ష నేతగా ఉండటం దురదృష్టకరమని కిషన్‌రెడ్డి విమర్శించారు.

## గోవా నైట్‌క్లబ్ అగ్నిప్రమాదం కేసు..

### లూథ్రా బ్రదర్స్ అరెస్ట్

న్యూఢిల్లీ, డిసెంబర్ 16: గోవాలోని అర్పోరా ప్రాంతంలో డిసెంబర్ 6న జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో 25 మంది మరణించిన ఘటనలో కీలక పరిణామం చోటుచేసుకుంది. 'బిర్చ్ బై రోమియో లేన్' నైట్‌క్లబ్ యజమానులు సౌరభ్, గౌరవ్ లూథ్రా సోదరులను థాయ్‌లాండ్ పోలీసులు అదుపులోకి తీసుకుని, డిసెంబర్ 16న భారత్‌కు డిపోర్ట్ చేశారు.

ప్రమాదం జరిగిన వెంటనే థాయ్‌లాండ్‌లోని పుకెట్‌కు పారిపోయిన లూథ్రా సోదరులను ఇంటర్‌పోల్ బ్లూ కార్నర్ నోటీసు ఆధారంగా థాయ్ అధికారులు అరెస్ట్ చేశారు. భారత పాస్‌పోర్టులను రద్దు చేసిన తర్వాత డిపోర్టేషన్ ప్రక్రియ వేగవంతమైంది.

బ్యాంకాక్ నుంచి ఢిల్లీకి చేరుకున్న వారిని గోవా పోలీసులు అదుపులోకి తీసుకుని, ఇవాళ పాటియాలా హౌస్ కోర్టులో హాజరుపరిచారు. అక్కడ నుంచి ట్రాన్సిట్ రిమాండ్ తీసుకుని గోవాకు తరలించే అవకాశం ఉంది.ప్రమాదానికి కారణం క్లబ్‌లో జరిగిన ఫైర్ షో సమయంలో ఫైర్‌వర్క్స్ వల్ల మంటలు వ్యాపించడమే అని ప్రాథమిక దర్యాప్తులో తేలింది.


ఎమర్జెన్సీ ఎగ్జిట్లు లేకపోవడం, ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించకపోవడం వల్ల పరిస్థితి మరింత దిగజారింది. మృతుల్లో ఐదుగురు పర్యాటకులు కాగా, మిగతావారు స్టాఫ్ సభ్యులు.ఈ ఘటనపై గోవా ప్రభుత్వం మాజిస్ట్రియల్ ఎంక్వైరీ ప్రకటించింది.

ఇప్పటికే క్లబ్ మేనేజర్‌తో పాటు మరో ఐదుగురిని అరెస్ట్ చేశారు. లూథ్రా సోదరులపై కల్పబుల్ హోమిసైడ్, నిర్లక్ష్యం నిబంధనల కింద కేసు నమోదైంది. దర్యాప్తు కొనసాగుతోంది.

## ఉత్తరప్రదేశ్‌లో ఢిల్లీ-ఆగ్రా ఎక్స్‌ప్రెస్ హైవే పై ఘోర ప్రమాదం

**పొగమంచు కారణంగా బస్సులు, కార్లు ఒకదానికొకటి ఢీ**
**ఆ తర్వాత భారీగా మంటలు.. మంటల్లో కాలి బూడిదైన బస్సులు..**

### 13 మంది మృతి



లక్నో డిసెంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఉత్తరప్రదేశ్ లోని మథుర వద్ద ఢిల్లీ-ఆగ్రా ఎక్స్‌ప్రెస్ హైవే పై ఘోర ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఇవాళ తెల్లవారుజామున పొగమంచు కారణంగా బస్సులు, కార్లు ఒకదానికొకటి ఢీ కొన్నాయి. ఆ తర్వాత భారీగా మంటలు చెలరేగి.. వాహనాలు దగ్ధమయ్యాయి. ఈ దుర్ఘటనలో మృతుల సంఖ్య 13కి పెరిగినట్లు అధికారులు తాజాగా తెలిపారు. సుమారు 80 మంది గాయపడినట్లు వెల్లడించారు.మంగళవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో ఢిల్లీ-ఆగ్రా ఎక్స్‌ప్రెస్ హైవేపై పది బస్సులు, పలు కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. దీంతో బస్సులకు మంటలు అంటుకున్నాయి. పెద్ద ఎత్తున అగ్నికీలలు ఎగసిపడటంతో ఏడు బస్సులు, కార్లు కాలిబూడిదయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని 11 ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపు చేశారు. క్షతగాత్రులను చికిత్స నిమి త్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదం నేపథ్యంలో ఎక్స్‌ప్రెస్‌వేపై భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. కాగా, గత రెండు రోజులుగా ఉత్తరాది రాష్ట్రాల్లో చలితీవ్రత పెరిగింది. దట్టమైన పొగమంచు కమ్మే స్తోంది. దీంతో విజిబిలిటీ పడిపోయి.. గత రెండు రోజుల్లో వరుసగా ఇలాంటి ఘటనలే చోటు చేసుకుంటున్నాయి.

## లేట్ నైట్ పార్టీలు.. శిల్పా శెట్టి రెస్టారెంట్‌పై పోలీస్ కేసు!

బెంగళూరు డిసెంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );బాలీవుడ్ నటి శిల్పా శెట్టికి చెందిన ప్రముఖ రెస్టారెంట్ 'బాస్టియన్' బెంగళూరులో మరో వివాదంలో చిక్కుకుంది. అనుమతించిన సమయం కంటే ఎక్కువసేపు కార్యకలాపాలు నిర్వహించడంతో పాటు, అర్ధరాత్రి పార్టీలకు అనుమతించి నిబంధనలు ఉల్లంఘించినందుకు గాను బెంగళూరు పోలీసులు ఈ రెస్టారెంట్‌పై ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేశారు.సెయింట్ మార్క్స్ రోడ్‌లో ఉన్న 'బాస్టియన్' రెస్టారెంట్ డిసెంబర్ 11న రాత్రి 1.30 గంటల వరకు కార్యకలాపాలు కొనసాగించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఇది పోలీసులు ఇచ్చిన సమయానికంటే ఎక్కువ సేపు నిర్వహించినట్లు సమాచారం. దీంతో కర్ణాటక పోలీస్ చట్టంలోని సెక్షన్ 103 కింద సుమోటో ఫిర్యాదుల ఆధారంగా కబ్బన్ పార్క్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

## దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతాం: ఎంపీ



న్యూఢిల్లీ, డిసెంబర్ 16:మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఓఉఔఖీఇఉం) చారిత్రాత్మకమని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అభివర్ణించారు. ఇలాంటి పథకానికి పేరు మార్చి వికసిత భారత్ – జీ రామ్ జీగా ప్రస్తుతం నామకరణం చేశారని మంగళవారం న్యూఢిల్లీలో ఆయన విమర్శించారు. మహాత్మా గాంధీ పేరు తొలగించడం ఆర్ఎస్ఎస్ ? బీజేపీ ఆలోచనకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ పథకాన్ని బలవర్చకుండా నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ ఎంపీ నిప్పులు చెరిగారు. కేంద్ర – రాష్ట్ర నిధుల వాటా 40:60గా మార్చడంతో రాష్ట్రాలపై భారం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు.

రాష్ట్రాల్లో నిధులు లేకపోతే పథకం అమలు కష్టమయ్యే పరిస్థితి ఉందన్నారు. 125 రోజులు అంటూనే ఉపాధి హామీని అస్పష్టంగా మార్చారంటూ కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకానికి దేవుడి పేరు పెట్టి ప్రజలను తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారంటూ కేంద్రం తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగటారు. మహాత్మా గాంధీ పేరును చరిత్ర నుంచి తొలగించాలన్న ఉద్దేశంతోనే ఇలా చేశారని విమర్శించారు.ఈ పథకం పేరుతోపాటు అమలులో తీసుకు వచ్చిన మార్పులకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలకు కాంగ్రెస్ పార్టీ దిగుతుందని ఎంపీ చామల స్పష్టం చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో 2005లో ఉపాధి హామీ పథకం ప్రారంభమైందని గుర్తు చేశారు. గ్రామీణ పేద ప్రజలకు 100 రోజుల గ్యారెంటీ ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో అప్పటి కేంద్రం 100% నిధులు కేటాయించిందని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు.

మరోవైపు నేషనల్ హెరాల్డ్ కేసులో పోలీస్, ఆర్థిక నేరాల విభాగం దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కేసులో ఎలాంటి ఆర్థిక లావాదేవీలు లేవని కోర్టు సైతం స్పష్టం చేసిందని తెలిపారు. రాహుల్, సోనియా గాంధీలపై కక్ష సాధింపు రాజకీయాలే లక్ష్యంగా ఈడీ కేసు నమోదు చేసిందని ఆరోపించారు. బలమైన ప్రాంతీయ నాయకత్వాన్ని నిర్వీర్యం చేయడానికే కేంద్ర సంస్థలను దుర్వినియోగం చేస్తోందంటూ బీజేపీపై ఎంపీ చామల ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన తెలంగాణ ప్రభుత్వం

న్యూ ఢిల్లీ డిసెంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );పోలవరం ? బనకచర్ల ( పోలవరం ? నల్లమలసాగర్) ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. బచావత్ ట్రైబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా పోలవరం నుంచి గోదావరి జలాలు తరలించే ప్రయత్నం చేస్తున్నారంటూ పిటిషన్ దాఖలు చేసింది. ఆర్టికల్ 32 కింద కేంద్ర ప్రభుత్వం, ఏపీ ప్రభుత్వంతో పాటు సంబంధిత సంస్థలపై రిట్ పిటిషన్ వేసింది.గోదావరి జల వివాదాల ట్రైబ్యునల్ తీర్పు ప్రకారం.. పోలవరం ప్రాజెక్టు ద్వారా కేవలం 80 టీఎంసీల నీటినే కృష్ణా నదికి మళ్లించేందుకు అనుమతి ఉందని తెలంగాణ ప్రభుత్వం ఆ పిటిషన్‌లో పేర్కొంది. దీనికి భిన్నంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అదనంగా 200 నుంచి 300 టీఎంసీల నీటిని తరలించేందుకు పోలవరం?బనకచర్ల లింక్ ప్రాజెక్టును చేపడుతోందని పిటిషన్‌లో స్పష్టం చేసింది. కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), గోదావరి నది నిర్వహణ మండలి, పర్యావరణ మంత్రిత్వశాఖల నుంచి అవసరమైన అనుమతులు లేకుండానే ప్రాజెక్టు పనులు చేపడుతున్నారని తెలంగాణ ఆరోపించింది. సీడబ్ల్యూసీ ఇన్-ప్రిన్సిపల్ అనుమతి లేకపోయినా డీపీఆర్ తయారీ, టెండర్ల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడం చట్ట విరుద్ధమని పిటిషన్‌లో వివరించింది.ఈ ప్రాజెక్టు అమలైతే తెలంగాణకు గోదావరి, కృష్ణా నదుల నుంచి రావాల్సిన నీటి వాటా తీవ్రంగా తగ్గిపోతుందని.. దాంతో సాగు, తాగునీటి అవసరాలు ప్రభావితమయ్యే ప్రమాదం ఉందని తెలంగాణ ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. ఇది రాష్ట్ర ప్రజల మౌలిక హక్కులకు విఘాతం కలిగించే అంశమని పేర్కొంది. అనుమతులు లేకుండా చేపడుతున్న డీపీఆర్ తయారీ, టెండర్ల ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని, పోలవరం?బనకచర్ల (పోలవరం?నల్లమలసాగర్) ప్రాజెక్టుపై స్టే విధించాలని తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును కోరింది.




# ధనుర్మాస వ్రతంతో శ్రీ మహాలక్ష్మి కరుణా కటాక్షం !

## (16 డిసెంబర్ - 14 జనవరి "ధనుర్మాస పూజలు" శుభ సందర్భంగా)

ధనుర్మాసం దైవారాధనకు ఇది అత్యంత పవిత్రమైన శుభ సమయం. సూర్యుడు ధనస్సు రాశిలోకి ప్రవేశించిన సమయాన్ని ధనుస్సంక్రమణంగా, ధనస్సు రాశిలో సూర్యుడు ఉండే కాలాన్ని ధనుర్మాసం అని పరమ పవిత్రంగా నిష్టతో పూజలు నిర్వహిస్తుంటాం. 'ధను' అంటే ఏదో ఒకదానికోసం ప్రార్థించడం అని అర్థం చేసుకోవాలి. సంక్రాంతి పండుగకు ఒక నెలకు ముందు నుంచి ధనుర్మాసం ప్రారంభం అవుతుంది. తిరిగి సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించే సంక్రాంతి రోజుతో ధనుర్మాసం ముగుస్తుంది. భక్తవత్సలుడు శ్రీమహావిష్ణువుకు అత్యంత ప్రీతికరమైన మాసంగా ధనుర్మాసానికి ప్రాముఖ్యత ఉన్నది. ఈ ఏడాది డిసెంబర్ 16, 2025న ప్రారంభమై జనవరి 14, 2026 రోజు ముగుస్తుంది.

ధనుర్మాసంలో భక్తితో పూజలు చేసిన భక్తులకు శ్రీమహాలక్ష్మి కరుణా కటాక్షాలు సిద్ధిస్తాయని శాస్త్రం వివరిస్తున్నది. ధనుర్మాసం దేవతలకు బ్రాహ్మీ ముహూర్తం లాంటిదని, ఈ మాసంలో స్నానం, దానం, హోమం, వ్రతం పూజలు చేయడం శుభప్రదంగా అని నమ్ముతారు. ఇంటి ముందు ముగ్గులు వేసి గొబ్బెమ్మలు, గుమ్మడికాయ పూలు, బియ్యం పిండి, పసుపు, కుంకుమ, పూవ్వులతో అలంకరించి మహాలక్ష్మి రూపంగా పూజిస్తారు. ఈ నెల రోజులు ఆండాళమ్మ పూజ, విష్ణుసహస్రనామ పారాయణం కూడా నిర్వహిస్తారు.

### శ్రీ గోదాదేవి - శ్రీ రంగనాథ్ స్వామి కళ్యాణోత్సవం :

తిరుమల క్షేత్రంలో ధనుర్మాసం నెల రోజుల పాటు సుప్రభాతానికి బదులు తిరుప్పావై గానం చేయడం జరుగుతోంది. విష్ణు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అర్చనను జరపడం ఆచారంగా వస్తున్నది.

ఈ నెల రోజులు సూర్యోదయం, సూర్యాస్తమయ సమయాల్లో దీపారాధనలు చేస్తూ లక్ష్మీదేవి అనుగ్రహం పొంది సకల దరిద్రాలన్నీ దూరం అవుతాయని విశ్వసిస్తారు. అర్చన తర్వాత ప్రసాదాన్ని నివేదించిన పిదప పిల్లలకు పంచటాన్ని 'బాలభోగం' అని పిలుస్తున్నాం. ధనుర్మాస రోజుల్లో ప్రత్యేకంగా శ్రీ గోదాదేవి, శ్రీ రంగనాథ్ స్వామి లేదా శ్రీ కృష్ణుడి వారి వివాహం ఈ మాసం చివరి రోజు నిర్వహించడం, దీనినే "గోదాదేవి కళ్యాణోత్సవం" లేదా "గోదా కళ్యాణం" అనే పేరుతో నిర్వహించుకునే ముఖ్య ఆచారం పాటించడం జరుగుతుంది. శ్రీ మహావిష్ణువు ఆజ్ఞతో శ్రీమహాలక్ష్మి భూలోకంలో గోదాదేవిగా అవతరించినట్లు నమ్ముతున్నాం.

ధనుర్మాసం ప్రతి రోజు ఒక తిరుప్పావై పాసురం గానం చేసి స్వామివారికి, అమ్మవారికి పొంగలి నివేది చేస్తారు. ధనుర్మాసంలో ఒక్క పూట భోజనం చేసి బ్రహ్మచర్యం పాటిస్తారు. ధనుర్మాస పూజలతో మనసు, వాక్కు, శరీరం అనే త్రికరణాలను అత్యంత నిర్మలంగా ఉంచుకోవడం జరుగుతుంది. ఈ మాసంలో సూర్యుడు బలహీనంగా ఉండడంతో గృహ ప్రవేశాలు, నిర్మాణాలు, కొత్త వ్యాపారాలు, పెట్టుబడులు, వివాహాలు, నిశ్చితార్థం, ఆస్తుల కొనుగోళ్ళు, బంగారం కొనుగోళ్లు లాంటి శుభకార్యాలు నిషేధించబడ్డాయి. ఉత్తర భారతాన 'ఖర్మాస్' అని పిలిస్తే, మన తెలుగు లోగిళ్లలో దానిని 'ధనుర్మాసం'గా పాటిస్తున్నాం.

- ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# శుద్ధి చేసే సామర్థ్యం, గ్యాస్ పైప్‌లైన్ వ్యవస్థతో పాటు పరమాణు రంగంలోనూ కీలక పరిణామాలు: శ్రీ పీయూష్ గోయల్

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:సాహసోపేత దార్శనికత, పట్టు విడవని కార్యాచరణ దేశ భవితను మార్చగలవనడానికి గత 11 సంవత్సరాలుగా భారత ఇంధన రంగం పయనిస్తున్న తీరే నిదర్శనంగా నిలుస్తోందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ అన్నారు. ఆయన ఈ రోజు న్యూఢిల్లీలో ఒక సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా దేశ ప్రజలు భారతదేశ ఉక్కు మనిషినే కాకుండా, రాజకీయంగానూ, ఆర్థికంగానూ, వ్యూహాత్మకం గానూ మన దేశం సొంత కాళ్ల మీద నిలబడాలని కోరుకున్న ఒక దార్శనికుడిని కూడా స్మరించు కొంటున్నారని శ్రీ గోయల్ అన్నారు.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ఇంధన రంగంలో కూడా ఇదే విధమైన స్వావలంబన స్ఫూర్తిని సాధించిందని మంత్రి తెలిపారు. దేశంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఇదివరకు ఎన్నడూ లేనంతగా 1,048 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేశారనీ, బొగ్గు దిగుమతులు దాదాపుగా 8 శాతం మేరకు తగ్గాయనీ ఆయన చెప్పారు. భారత సౌర విద్యుత్తు ఉత్పాదన సామర్థ్యం గత 11 సంవత్సరాల్లో 46 రెట్లు పెరిగిందనీ, ఇది దేశాన్ని ప్రపంచంలోనే మూడో అతి పెద్ద సౌర ఇంధన ఉత్పత్తిదారుగా నిలిపిందన్నారు. పవన విద్యుత్తు సామర్థ్యం 2014లో 21 గిగావాట్లుగా ఉండగా, 2025లో 53 గిగావాటకు చేరుకొందన్నారు. ప్రపంచంలో నాలుగో అతి పెద్ద చమురు శుద్ధి కూడలిగా భారత్ ఎదిగిందనీ, తన రిఫైనింగ్ కెపాసిటీని 20 శాతం మేరకు పెంచుకొనే దిశగా కృషిని కొనసాగిస్తోందనీ మంత్రి వెల్లడించారు. ఇంతవరకు 34,238 కిలోమీటర్ల సహజవాయు గొట్టపుమార్గాన్ని అధికారికంగా గుర్తిస్తే అందులో ప్రస్తుతం 25,923 కి.మీ. మార్గం గుండా సహజవాయువును సరఫరా చేస్తున్నా రన్నారు. పరమాణు ఇంధన రంగంలో పాలుపంచు కొనేందుకు ప్రయివేటు పాత్రధారులకు అనుమతి నివ్వాలనేదే శాంతి బిల్లు సంకల్పమని కూడా ఆయన వివరించారు.

విద్యుత్తు ఉత్పాదనలో మిగులును సాధించడంతో పాటు గ్రిడ్ ఏకీకరణ దిశగానూ, పునరుత్పాదక ఇంధన రంగంలో నాయకత్వాన్ని అందించే దిశగానూ దేశం పయనిస్తోందని శ్రీ గోయల్ అన్నారు. ఈ మార్పు అకస్మాత్తుగా చోటుచేసుకొన్నదేమీ కాదనీ, స్పష్టమైన దార్శనికత, నిరంతర కృషి వల్ల లభించిందనీ ఆయన తెలిపారు. విద్యుత్తు కొరత స్థితి నుంచి విద్యుత్తు విషయంలో భద్రమైన స్థితికి భారత్ చేరుకొందనీ, విద్యుత్తు ఉత్పాదన స్థాయిని దీర్ఘకాలం పాటు నిలకడగా ఉంచుకొనే దిశగా పయనిస్తోందనీ మంత్రి వివరించారు.

ఈ మార్పు అయిదు ముఖ్య స్తంభాలపై ఆధారపడిందని మంత్రి అన్నారు. సర్వజనులకూ అందుబాటులోకి అనేది భారత ఇంధన రంగ పరివర్తనలో ఒకటో కీలకాంశమని శ్రీ గోయల్ తెలిపారు. సౌభాగ్య పథకంలో భాగంగా ప్రతి కుటుంబానికీ కరెంటును సమకూర్చారనీ, ఉజాలా కార్యక్రమం కింద 47.4 కోట్ల ఎల్ఈడీ బల్బులను పంపిణీ చేశారనీ, దీంతో కరెంటు బిల్లులు ఆదా అవడంతో పాటు వాతావరణంలోకి బొగ్గుపులుసు వాయువు విడుదల స్థాయిలు కూడా తగ్గాయన్నారు. పిల్లలు ఇక చీకటి పడ్డ తరువాతా చదువు కోగలుగుతున్నారనీ, కరెంటుతో ఒక్క ఇళ్లే కాకుండా ప్రజల్లో ఆశలు కూడా వెలుగులీనుతున్నాయన్నారు. 10 కోట్ల కుటుంబాలకు స్వచ్ఛ వంట గ్యాస్ కనెక్షన్లను అందించారనీ, మహిళలు ఆరోగ్యంగా జీవిస్తున్నారనీ, పీఎం-కుసుమ్ పథకంలో భాగంగా రైతులు ఇంధన సరఫరాదారులుగా మారారనీ మంత్రి వెల్లడించారు.

తక్కువ ఖర్చును రెండో ముఖ్యాంశంగా ఆయన వర్ణించారు. సౌర, పవన విద్యుత్తు, ఇతర స్వచ్ఛ ఇంధన సామగ్రిపై జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారని తెలిపారు. 20 శాతం మేరకు ఇథెనాల్‌ను కలిపే లక్ష్యాన్ని 2030 కల్లా సాధించాలని మొదట అనుకున్నప్పటికీ, అంతకన్నా ముందుగానే ఈ లక్ష్యాన్ని సాధించినట్లు ఆయన తెలిపారు. సౌర, పవన విద్యుత్తు అమ్మకాలపై అంతర్ రాష్ట్ర సరఫరా చార్జీల్ని రద్దు చేసిన సంగతిని కూడా ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు.

మూడో ముఖ్యాంశం లభ్యత అని శ్రీ గోయల్ అన్నారు. విద్యుత్తు కోతలు 2013లో 4.2 శాతంగా ఉంటే, 2025లో 0.1 శాతానికి పరిమితమయ్యాయని తెలిపారు. ఏకీకృత జాతీయ గ్రిడ్‌ను ఏర్పాటు చేయడంతో, 250 గిగావాట్ల అత్యధిక స్థాయి విద్యుత్తు అవసరాల్ని భారత్ తీర్చగలిగిందని ఆయన చెప్పారు.

ఆర్థికంగా లాభసాటిగా ఉండడమనేది నాలుగో ముఖ్యాంశమని మంత్రి వివరించారు. పీఎం-ఉదయ్ పథకంలో భాగంగా చేపట్టిన సంస్కరణలు విద్యుత్తు పంపిణీ రంగాన్ని బలపరిచాయనీ, డిస్కమ్ బకాయిలు 2022లో రూ.1.4 లక్షల కోట్ల నుంచి 2025లో రూ.6,500 కోట్లకు తగ్గాయనీ ఆయన వెల్లడించారు.

దీర్ఘకాలిక మనుగడ, ప్రపంచ బాధ్యతలు.. ఇవి అయిదో ముఖ్యాంశమని శ్రీ గోయల్ అన్నారు. ప్యారిస్ ఒప్పంద లక్ష్యాలను నెరవేర్చిన ఒకటో జీ20 దేశంగా భారత్ నిలిచిందని ఆయన తెలిపారు. దేశంలో ఇప్పటివరకూ నెలకొల్పిన విద్యుత్తు ఉత్పాదన సామర్థ్యంలో 50 శాతం ప్రస్తుతం శిలాజేతర ఇంధన వనరుల నుంచే అందుతోందని ఆయన వివరించారు.

భారత్ 2047కల్లా స్వాతంత్ర్య శత వార్షికోత్సవాలను జరుపుకోనుందని మంత్రి గుర్తు చేస్తూ, రాబోయే కాలపు సవాళ్లను పరిష్కరించడానికి వ్యూహంలో అవసరమైన మార్పుచేర్పుల్ని చేస్తున్నారన్నారు. 2030 కల్లా ఒక్కో సంవత్సరం 5 ఎంఎంటీ ఉత్పాదనే జాతీయ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ ధ్యేయం, రూ.1 లక్ష కోట్ల శిలాజ ఇంధన దిగుమతులను తగ్గించడం దీని లక్ష్యమని ఆయన తెలిపారు. దాదాపు 20 లక్షల కుటుంబాలకు ఇంటి పైకప్పు మీద సూర్యరశ్మి ఆధారిత విద్యుత్తు ఉత్పాదనా సామగ్రిని అమర్చేందుకు పీఎం సూర్య ఘర్ పథకాన్ని ప్రవేశపెట్టిన సంగతిని కూడా ఆయన ప్రస్తావించారు. భారత ఇంధన రంగాన్ని పటిష్ఠపరచడానికి ప్రభుత్వం ప్రజలకు సాధికారతను కల్పిస్తుందన్న ప్రధానమంత్రి మాటలను మంత్రి ఈ సందర్భంగా ఉదాహరించారు. బొగ్గు రంగంపై ఏర్పాటు చేసిన ఉన్నతాధికార సంఘం సూచించిన అనేక సిఫారసులు పరిశీలన దశలో ఉన్నాయన్నారు. ఆ సిఫారసులలో బొగ్గు అన్వేషణనూ, తవ్వకాలనూ వేగవంతం చేయడంతో పాటు బొగ్గును గ్యాసుగా మార్చే ప్రక్రియలో వేగం పెంచడం సహా అనేక అంశాలున్నాయని ఆయన అన్నారు.

'వికసిత్ భారత్' లక్ష్యాన్ని 2047 కల్లా సాధించే దిశగా ఇండియా అడుగులు వేస్తున్న క్రమంలో, విస్తృతీ, వేగమూ, దీర్ఘకాలిక మనుగడా.. ఈ మూడింటి నిర్వహణలో మన దేశ ఇంధన రంగం ప్రపంచానికే ఒక అధ్యయనాంశంగా మారగలదన్న విశ్వాసాన్ని శ్రీ గోయల్ వ్యక్తం చేశారు.

# పాలన అనుభవంతో మరింత అభివృద్ధి

నిజామాబాద్,డిసెంబర్ 16: గతంలో పాలించిన అనుభవంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి బుర్ర సుమ దేవేందర్ గౌడ్ అన్నారు. సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో మరింత అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. అంగన్వాడి భవనం నిర్మాణం, ఆరోగ్య కేంద్ర భవనం నిర్మించి అందుబాటులోకి తేవడం తన బాధ్యత అన్నారు.

ముఖ్యంగా గ్రామంలో కోతులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కోతుల బెడద లేకుండా కోతులను పట్టి అడవుల్లోకి పంపించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు తీవ్ర నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నారని నీటి సమస్య పరిష్కారం, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్లా ద్వారా నీటి సరఫరా చేస్తానని చెప్పారు.

మురికి కాలువల నిర్మాణం చేయడంతో పాటు గ్రామంలో మౌలిక వసతుల ఏర్పాటుకు తనవంతు నిధులు సాధించి పరిష్కారం చేస్తానని అన్నారు. మహిళగా మహిళల సమస్యలు పరిష్కారం కొరకు ముందుండి పని చేస్తానని అన్నారు. తనకు కేటాయించిన ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. గ్రామం లో ఎవరికీ ఎలాంటి సమస్యలు వచ్చిన ముందుండి పని చేసే గుణం ఉన్న తనను ఆదరించాలని కొరారు.

స్టూడెంట్స్ కు కావాల్సిన సర్టిఫికెట్ లు ఇంటి వద్దకే తెచ్చి ఇచ్చే బాధ్యత తనపై ఉందని గతంలో అధికారం లేకున్నా పని చేసి పెట్టానని అధికారం ఉంటే మరింత అందుబాటులో ఉండి సేవ చేస్తానని బుర్ర సుమ దేవేందర్ గౌడ్ స్పష్టం చేశారు. నేడు జరిగే పోలింగ్ లో ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే కిషోర్ జన్మదిన వేడుకలు



యాదాద్రి డిసెంబర్ 16: యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ రోజు తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా. గాదరి కిశోర్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్త్ డే కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యకుడు జంగ శ్రీను, మాజీ మార్కెట్ చైర్మెన్ లు తీపిరెడ్డి మేఘారెడ్డి, యాకుబ్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేశ్, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, మాజీ రైతు బంధు అధ్యక్షుడు కొండ సొమ్మల్లు, డీవీఎంసీ సభ్యులు దాసరి తిరుమలేష్, జిల్లా నాయకులు మర్రి అనిల్, దబ్బేటి శైలజ, గుంటీ దేవ, కూరెళ్ళ పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ

**-వారం రోజుల్లో అపరిష్కృత సమస్యల పరిష్కారానికి హామీ**
**-మంత్రి దృష్టికి దీర్ఘకాలిక సమస్యలు**
**-సొంత నిధులతో స్పోర్ట్స్ కిట్స్ అందజేస్తామని హామీ**
**-ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ రాకతో ఆనందంలో విద్యార్థినులు**



అమరావతి, డిసెంబర్ 16: జి.కొండూరు మండలం లోని కుంటముక్కల గ్రామంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల (బాలికలు) పాఠశాలను మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ఇవాళ ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థినులతో సరదాగా గడిపారు. తల్లికి వందనం పథకం అందరికీ వర్తింపజేశారా అని ప్రశ్నించారు. అందరికీ ఈ పథకం కింద సొమ్ము జమ చేసినట్లు వారు తిరిగి సమాధానం ఇచ్చారు. ఇక్కడ భోజనం బాగుంటుందా వారానికి ఎన్నిసార్లు నాన్ వెజ్ భోజనం పెడుతున్నారు..ప్రతిరోజు గుడ్డు ఇస్తున్నారా లేదా అని ప్రశ్నించారు. భోజనం నాణ్యతతో రుచిగా, శుచిగా ఉంటుందని విద్యార్థినులు సమాధానం చెప్పారు.

ఇంకా ఇక్కడ ఏమైనా సమస్యలున్నాయా అని ప్రశ్నించగా విద్యార్థినులు సమస్యలు ఏమీ లేవని చెప్పడంతో అబద్ధం చెబుతున్నారంటూ బాలికలతో మాట కలిపారు. కాలక్రమంతో పాటు ఇటీవల బుడమేరు వరదకు వసతి భవనం శిథిలమవ్వడంతో విద్యార్థినులు తరగతి గదుల్లోనే నిద్రించడం తెలిసి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ చలించారు. వారి సమస్యలు తానే చెప్పి వారంలోగా సమస్యలన్నీ పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

విద్యార్థినుల కోరికపై స్వయం గా సెల్ఫీ తీశారు. దీన్ని సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామికి పంపి ఇక్కడి సమస్యల శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తామని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ వెల్లడించారు. ప్రైవేట్ స్కూళ్ళ కంటే ప్రభుత్వ స్కూళ్ళేం తక్కువ కాదంటూ విద్యార్థినులతో మాటా మంతీ కలిపారు. తాను, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రభుత్వ స్కూల్లోనే చదివామంటూ పేర్కొన్నారు.

ఇక్కడ చదివే విద్యార్థినులు 525 మార్కులు దాటిన ప్రతి విద్యార్థినికి స్కాలర్ షిప్స్ ఇస్తామని ప్రకటించారు. విద్యార్థినులకు తన సొంత నిధులతో స్పోర్ట్స్ కిట్స్ ఇస్తానన్నారు. క్రీడా మైదానం అభివృద్ధికి కూడా చర్యలు తీసుకుంటామన్నారు. డార్మిటరీ, టాయిలెట్స్, వాష్ రూమ్స్ లో వాటర్ సమస్యలు, ప్రహరిగోడ నిర్మాణం, ఐ.ఎఫ్.బి ప్యానెల్స్ ఏర్పాటు, ఇంటర్నెట్ సౌకర్యంలో లోపాలు, తదితర సమస్యలను గుర్తించారు. ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

# మూడో విడత ఎన్నికలను సజావుగా నిర్వహించాలి




నల్గొండ, డిసెంబర్ 16: ఎలాంటి తప్పులకు అవకాశం లేకుండా మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పోలింగ్ సిబ్బందికి సూచించారు. ఈ రోజు ఆమె దేవరకొండలో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన డిఆర్సి కేంద్రాన్ని సందర్శించారు.

ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని, పోలింగ్ సిబ్బంది సకాలంలో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలను చేరుకొని అవసరమైన ఏర్పాట్లు ముందే చేసుకోవాలని కలెక్టర్ చెప్పారు. ఎన్నికలలో తప్పు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి పొరపాట్లు జరగకూడదని, ముఖ్యంగా పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ కంపార్ట్మెంట్‌కిటికీలకు దూరంగా ఏర్పాటు చేయాలని, అలాగే సరైన విధంగా వెలుతురు ఉండేలా చూసుకోవాలన్నారు.

పోలింగ్ బూత్ లో ముగ్గురు కంటే మించి ఓటర్లు ఉండకూడదని తెలిపారు. పోలింగ్ పూర్తి అయిన తర్వాత మధ్యాహ్నం 2 గంటలకు తప్పనిసరిగా ఓట్ల లెక్కింపు ప్రారంభించాలని, లెక్కింపు పూర్తయిన తర్వాత ఎన్నికల ఫలితాలను వెంటనే ప్రకటించాలన్నారు. పోలైన బ్యాలెట్లతో పాటు పోల్ కానీ బ్యాలెట్లు సైతం పూర్తిగా కాపాడే బాధ్యత స్టేజ్ -2 ఆర్ ఓలపై ఉందన్నారు.

ఈ సందర్భంగా ఆమె టెండర్ ఓట్ల ప్రాముఖ్యతను, టెండర్ ఓట్ల ప్రక్రియ విధానాన్ని తెలియజేశారు. పోలింగ్ కేంద్రం లేఅవుట్ పరిశీలించిన తర్వాత అతిపెద్ద రెండవ గదిని కౌంటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. కౌంటింగ్ సందర్భంగా ఏజెంట్లకు కౌంటింగ్ టేబుల్ కి మధ్యలో బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని చెప్పారు.

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరగా కౌంటింగ్ పూర్తిచేయాలని, కౌంటింగ్‌లో జాప్యం జరిగితే చీకటి పడి తప్పులు జరిగేందుకు ఆస్కారం ఉందని, అందువల్ల కౌంటింగ్ కు సాధ్యమైనన్ని ఎక్కువ టేబుళ్లు ఏర్పాటు చేయాలని, అలాగే ప్రతి పోలింగ్ కేంద్రంలో ప్రహరీ లేకుంటే తాత్కాలిక కంచె వేసుకోవాలని, సాధ్యమైనంత త్వరగా ఎన్నికలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ పోలింగ్, కౌంటింగ్ లపై సూచనలు చేశారు. కలెక్టర్ వెంట దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, డిపిఓ వెంకయ్య, జెడ్పిసిఈఓ శ్రీనివాస రావు, ఇతర అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆమె పోలింగ్ సిబ్బంది దగ్గరకు వెళ్లి వారితో మాట్లాడడమే కాకుండా బ్యాలెట్ బాక్సులను ఓపెన్ చేయించారు.


# సోయా, మొక్కజొన్నలు తప్పనిసరిగా కొనాలి

## రైతు బలిరాం డిమాండ్

అమరావతి, డిసెంబర్ 16: మన్నూర్ గ్రామానికి చెందిన రైతు బలిరాం సోయా, మొక్కజొన్న పంటలను ప్రభుత్వం తప్పనిసరిగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. యార్డు పరిధిలో ఉన్న మొక్కజొన్న పంటలను మాత్రమే కొనుగోలు చేస్తామని అధికారులు వెల్లడించారని తెలిపారు.

ప్రభుత్వం రైతులు పండించిన పంటలను కొనుగోలు చేస్తామని ప్రకటించినప్పటికీ, మార్కెట్ అధికారులు నాణ్యత లేదని పేర్కొంటూ గోదాముల వద్ద పంటలను తిరస్కరిస్తున్నారని ఆయన ఆరోపించారు. నాణ్యత ఉన్న పంటలను కూడా కొనుగోలు చేయడం లేదని వాపోయారు.

తక్షణమే రైతుల పంటలను కొనుగోలు చేయకపోతే రైతులు ఆందోళనకు దిగాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.



# లోక్‌సభలో 'వికసిత భారత్ శిక్షా అధిష్ఠాన్-2025' బిల్లును ప్రవేశపెట్టిన శ్రీ ధర్మేంద్ర ప్రధాన్

న్యూఢిల్లీ, డిసెంబర్ 16: కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ ఈ రోజు లోక్‌సభలో 'వికసిత భారత్ శిక్షా అధిష్ఠాన్-2025' బిల్లును ప్రవేశపెట్టారు. సమర్థ, ప్రభావశీల సమన్వయం ద్వారా ప్రతిభకు పదును పెట్టి, ప్రమాణాలను నిర్దేశించేలా దేశంలోని ఉన్నత విద్యా సంస్థల (హెచ్‌ఈఐ)కు సాధికారత కల్పించడమే ఈ బిల్లు లక్ష్యం.

దేశవ్యాప్త విస్తృత సంప్రదింపుల ప్రాతిపదికన జాతీయ విద్యా విధానం-2020 (ఎన్ఈపీ) రూపొందింది. ఉన్నత విద్యా నియంత్రణ వ్యవస్థలో సమూల మార్పులను ఇందులోని 18వ అధ్యాయం నిర్దేశిస్తోంది. ఇస్రో పూర్వ చైర్మన్, కీర్తిశేషులు డాక్టర్ శ్రీ కె.కస్తూరి రంగన్ జాతీయ విద్యా విధాన రూపకల్పన కమిటీకి చైర్మన్‌గా వ్యవహరించారు. ఆయన దార్శనిక నాయకత్వాన విద్యా స్వయం ప్రతిపత్తి, బహుళ కోర్సులలో విద్య, పరిశోధన నైపుణ్యం, భారతీయ విలువలలోని ప్రాథమిక ప్రపంచ పోటీతత్వాన్ని స్పష్టం చేసే సమగ్ర, భవిష్యత్తు ఆధారిత దృక్కోణంతో ఈ విధానం రూపుదిద్దుకుంది. దీనికి అనుగుణంగా సునిశిత అధ్యయనం అనంతరం సార్వజనీన సంప్రదింపుల ప్రక్రియ ఆధారంగా ప్రపంచ ఉత్తమ పద్ధతులను సందర్భోచితంగా ఉన్నత విద్యాకు జోడిస్తూ ఈ బిల్లును సిద్ధం చేశారు. అలాగే జాతీయ ప్రాథమ్యాలకు పెద్దపీట వేస్తూ సమాన, సరళ, ఆవిష్కరణాధారిత విద్యా వ్యవస్థపై డాక్టర్ కస్తూరిరంగన్ దార్శనికతకు అనుగుణంగా ఇది రూపొందింది.

అనంతరం ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన ఈ నెల 12వ తేదీ సమావేశమైన కేంద్ర మంత్రిమండలి వికసిత భారత్ శిక్షా అధిష్ఠాన్ బిల్లు-2025ను పార్లమెంటులో ప్రవేశపెట్టే ప్రతిపాదనను ఆమోదించింది.

రాజ్యాంగంలోని 7వ షెడ్యూల్‌లోగల 'యూనియన్ జాబితాలోని ఎంట్రీ 66' నిబంధనల ప్రకారం ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఈ నిబంధన "ఉన్నత విద్య లేదా పరిశోధన, శాస్త్ర, సాంకేతిక ఉన్నత విద్యా సంస్థలలో సమన్వయం, ఉన్నత ప్రమాణాల"ను నిర్దేశిస్తుంది.

వికసిత భారత్ శిక్షా అధిష్ఠాన్‌ను అత్యున్నత సంస్థగా ప్రతిపాదిస్తూ- ఇందులో "ప్రమాణాలు, నియంత్రణ, గుర్తింపు" నిమిత్తం 3 మండళ్లు ఉంటాయని ఈ బిల్లు పేర్కొంటోంది. ఈ మేరకు వికసిత భారత్ శిక్షా వినియోగమాన్ పరిషత్ (నియంత్రణ మండలి), వికసిత భారత్ శిక్షా గుణ్వత్త పరిషత్ (గుర్తింపు మండలి), వికసిత భారత్ శిక్షా మానక్ పరిషత్ (ప్రమాణాల మండలి) ఏర్పాటవుతాయి.

మరోవైపు "యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చట్టం-1956" (యూజీసీ), "ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ యాక్ట్-1987" (ఏఐసీటీఈ), "నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ యాక్ట్-1993" (ఎన్‌సీటీఈ)ల రద్దుకు ఈ బిల్లులో ప్రతిపాదనలున్నాయి. కొత్త చట్టం అమలులోకి వచ్చాక విద్యా మంత్రిత్వ శాఖ సహా "యూజీసీ, ఏఐసీటీఈ, ఎన్‌సీటీఈ"ల పరిధిలోని ఉన్నత విద్యా సంస్థలలో ప్రమాణాల నిర్ణయాధికారం 'వికసిత భారత్ శిక్షా అధిష్ఠాన్'కు దఖలు పడుతుంది. 'ఎన్ఈపీ-2020' నిర్దేశించిన మేరకు 'కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్' (సీఓఏ) ఒక 'ప్రొఫెషనల్ స్టాండర్డ్ సెట్టింగ్ బాడీ' (పీఎస్ఎస్‌బీ)గా పనిచేస్తుంది. జాతీయ ప్రాధాన్యంగల సంస్థలకు గల ప్రస్తుత స్వయంప్రతిపత్తి స్థాయిని ఈ బిల్లు సమర్థిస్తుంది.

దేశవ్యాప్తంగా ఉన్నత విద్యా సంపూర్ణ ప్రగతితోపాటు మూడు మండళ్ల మధ్య సమన్వయానికి అధిష్ఠాన్ వ్యూహాత్మక దిశానిర్దేశం చేస్తుంది. తదనుగుణంగా కనీస విద్యా ప్రమాణాల నిర్దేశం, ఏకీకరణకు ప్రమాణాల మండలి బాధ్యత వహిస్తుంది. ఈ ప్రమాణాల సమన్వయం, నిర్వహణను నియంత్రణ మండలి పర్యవేక్షిస్తుంది. ఇక బలమైన, విశ్వసనీయ గుర్తింపు వ్యవస్థను స్వతంత్ర గుర్తింపు ప్రాధికార సంస్థగా అక్రెడిటేషన్ మండలి వ్యవహరిస్తుంది.

ఉన్నత విద్యా సంస్థలన్నీ తమ పాలన, ఆర్థిక, విద్యా, సంస్థాగత పనితీరును నియంత్రణ మండలి పరిధిలోని సార్వత్రిక పోర్టల్ ద్వారా వెల్లడించడం తప్పనిసరి కాగా, ఆయా సంస్థలకు గుర్తింపు ఇవ్వడంలో ఇది ప్రాథమిక ఉపకరణంగా పనిచేస్తుంది. ఈ సమగ్ర విధానం పారదర్శకత, జవాబుదారీతనం, సామర్థ్యం తదితరాలకు భరోసా ఇస్తుంది. అంతేకాకుండా ఉన్నత విద్యలో భాగస్వాముల కోసం వ్యవస్థల సరళీకరణపై ప్రభుత్వ నిబద్ధతను బలోపేతం చేస్తుంది.

అధిష్ఠాన్‌తోపాటు దీని పరిధిలోని మండళ్లలో సమతుల ప్రాతినిధ్యం, సమాచార ఆధారిత నిర్ణయాత్మకతకు ప్రాధాన్యం ఉంటుంది.

ఈ మేరకు దేశంలోని ప్రసిద్ధ విద్యావేత్తలు, వివిధ రంగాల నిపుణులతోపాటు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతా లు, ప్రభుత్వ ఉన్నత విద్యా సంస్థ లు, జాతీయ ప్రాముఖ్యంగల సంస్థల ప్రతినిధులు వీటిలో సభ్యులుగా ఉంటారు.

దేశవ్యాప్తంగా గల ఉన్నత విద్యాసంస్థలు ప్రస్తుతం వివిధ నియంత్రణ సంస్థల నుంచి అనేక అనుమతులు, ఆమోదాలు పొందడంతో పాటు తనిఖీ ప్రక్రియను అనుసరించాల్సి వస్తోంది. దీనివల్ల ఈ రంగంపై మితిమీరిన నియంత్రణ సహా నిబంధనల అనవసర పునరావృతమవుతోంది. అందుకే, ఉన్నత విద్యా సంస్థలన్నిటి పర్యవేక్షణకు ఏకైక సరళీకృత నియంత్రణ వ్యవస్థను ఏర్పాటు చేయడం అవశ్యం.

ఈ అవసరాలకు అనుగుణంగా ఏకీకృత, హేతుబద్ధ నియంత్రణ వ్యవస్థను అమలులోకి తెచ్చి, సంక్లిష్టతలను తొలగించాలని ఈ బిల్లు ప్రతిపాదిస్తోంది. ఈ దిశగా నియంత్రణ చట్రం యావత్తూ సాంకేతిక పరిజ్ఞానాధారిత, ముఖాముఖి రహిత, పరస్పర సమాచార ప్రధాన వ్యవస్థల ద్వారా 'ఏకగవాక్షం'గా పనిచేస్తుంది. ఇది సార్వత్రిక సౌలభ్యం, విశ్వాసాధారిత నియంత్రణ సూత్రాల ఆధారంగా వ్యవహరిస్తుంది.

ఇందులో భాగంగా నియంత్రణ మండలి సమగ్ర సార్వత్రిక డిజిటల్ పోర్టల్‌ను నిర్వహిస్తుంది. దీనిద్వారా ఆర్థిక పారదర్శకత, పాలన విధానాలు, ఆర్థిక వనరులు, జమాఖర్చుల తనిఖీ (ఆడిట్), ఇతర ప్రక్రియలు, మౌలిక సదుపాయాలు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యా కార్యక్రమాలు, విద్యా ఫలితాల సంబంధిత సమాచారాన్ని ఉన్నత విద్యా సంస్థలు వెల్లడించాల్సి ఉంటుంది. ఈ పోర్టల్‌లో ద్వారా సమర్పించే సమాచారం సదరు సంస్థకు గుర్తింపునివ్వడంలో ప్రాథమిక ఉపకరణం అవుతుంది. దీనివల్ల ఉన్నత విద్యావరణ వ్యవస్థ అంతటా పారదర్శకత, జవాబుదారీతనం, స్థిరత్వానికి భరోసా లభిస్తుంది.

ప్రతిపాదిత బిల్లు ప్రధాన లక్ష్యాలు:

యువతరానికి సాధికారత

పారదర్శక, విద్యార్థి కేంద్రక వ్యవస్థలు నాణ్యమైన ఉన్నత విద్యా సంస్థలలో ప్రవేశ సౌలభ్యం కల్పిస్తాయి. దీనివల్ల విద్యా లభ్యత మెరుగుపడటమే కాకుండా స్థూల నమోదు నిష్పత్తి (జీఈఆర్) పెరుగుతుంది.

ఈ సమగ్ర విద్యా విధానం విద్యార్థులలో విమర్శనాత్మక ధోరణి, సృజనాత్మకత, ఆవిష్కరణాత్మకతలను ప్రోత్సహిస్తూ విద్యా నైపుణ్యంపై దృష్టి సారిస్తుంది.

విద్యార్థులు విభిన్న కోర్సులను అభ్యసించడానికే కాకుండా నిరంతర నైపుణ్య పునశ్చరణ, నైపుణ్యాభివృద్ధి దిశగా అంతర-విభాగ, సరళ విద్యా చట్రాలు వీలు కల్పిస్తాయి.

పరిశోధన, ఆవిష్కరణ, వ్యవస్థాపకనకు బలమైన ప్రాధాన్యం ఫలితంగా యువతరంలో సమస్యా పరిష్కార సామర్థ్యం, సృజనాత్మకత, స్వావలంబన కూడా బలోపేతమవుతాయి.

విద్యా నాణ్యత, మౌలిక సదుపాయాలు, పాలన సహా మొత్తంగా అభ్యసన అనుభవంపై నిర్మాణాత్మక అభిప్రాయం సేకరణ ద్వారా ఉన్నత విద్యా సంస్థల ర్యాంకింగ్, మూల్యాంకనానికి విద్యార్థులు చురుగ్గా తోడ్పడుతూ జవాబుదారీతనం, నిరంతర వృద్ధికి సహకరిస్తారు.

సముచిత, పారదర్శక, బలమైన ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగం విద్యార్థుల సమస్యలను సకాలంలో, సమర్థంగా పరిష్కరిస్తూ సంస్థాగత వ్యవస్థలపై నమ్మకాన్ని బలోపేతం చేస్తుంది.

విజ్ఞానం, కర్తవ్యం, నైపుణ్యం, ప్రపంచ పోటీతత్వంతో జాతీయ-అంతర్జాతీయ స్థాయిలలో అర్థవంతంగా సహకరించగల సమర్థ పౌరులను తీర్చిదిద్దడం ఈ బిల్లు లక్ష్యం.

అంతర్జాతీయ ఉత్తమ విధానాల అనుసరణ

ఉన్నత విద్యలో అంతర్జాతీయ ఉత్తమ విధానాల అనుసరణతో భారత ఉన్నత విద్యా సంస్థల నాణ్యత, పోటీతత్వం, అంతర్జాతీయ విశ్వసనీయత ఇనుమడిస్తాయి.

దేశంలో ప్రపంచ ప్రమాణానుగుణ ఉన్నత విద్యాసంస్థల ఏర్పాటు సౌలభ్యం సహా దేశీయ ప్రతిభను చాటుతూ అంతర్జాతీయ విద్యార్థులు, అధ్యాపకులను ఆకర్షించే విజ్ఞాన కేంద్రంగా భారత్ నిలుస్తుంది.

నియంత్రణా సంస్కరణలు

స్వతంత్ర మండళ్ల ద్వారా ప్రమాణాల నిర్దేశం, నియంత్రణ, గుర్తింపు సంబంధిత విస్పష్ట క్రియాత్మక విభజన వల్ల వస్తుగత దృక్పథం, విశ్వసనీయత పెరగడంతోపాటు ఆసక్తుల ఘర్షణ తగ్గుతుంది.

సంస్థాగత కార్యక్రమాలు, విద్యా కోర్సుల ప్రదానంలో సారళ్యం, వైవిధ్యానికి వీలు కల్పిస్తూ ఏకరూప కనీస నాణ్యత ప్రమాణాలకు నియంత్రణ నిర్దేశిత సమన్వయ కొలమానాలు భరోసా ఇస్తాయి.

అన్ని ప్రక్రియలనూ సరళం చేయడంలో లక్ష్యం, పారదర్శకత, సాంకేతిక పరిజ్ఞానాధారిత, ముఖాముఖి రహిత ఏకగవాక్ష వ్యవస్థలు సార్వత్రిక పరిశీలన హితంగా ఉంటూ విచక్షణను తగ్గించడమే కాకుండా సామర్థ్యం, జవాబుదారీతనాన్ని ఇనుమడింపజేస్తాయి.

సార్వత్రిక పరిశీలనాధారిత, ప్రతిస్పందనాత్మక, కనిష్ఠ నియంత్రణ సంస్థలు విధానపరమైన నిబంధనల అనుసరణకన్నా విద్యా నాణ్యతపై దృష్టి సారించేలా చేస్తాయి.

నాణ్యతను నిర్ధారించే యంత్రాంగాలను పారదర్శక, సుస్థిర గుర్తింపు చట్రం మరింత బలోపేతం చేస్తుంది.

అత్యుత్తమ పనితీరుగల ఉన్నత విద్యాసంస్థలు స్వతంత్ర, స్వయంపాలన వ్యవస్థలుగా పనిచేస్తూ ఆవిష్కరణలు, సామర్థ్యం, ఉన్నత ఫలితాలను సాధించేలా మరింత మెరుగైన స్వయంప్రతిపత్తి లభిస్తుంది.

# చివరి దశ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి..



మక్తల్, డిసెంబర్ 16: జిల్లాలో తొలి, రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ను విజయవంతంగా ముగించినట్లే చివరి విడత ఎన్నికల పోలింగ్ ను కూడా సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. ఈ రోజు మూడో విడత ఎన్నికల పోలింగ్ సందర్భంగా పోలింగ్ కు అవసరమైన సామాగ్రిని పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేసిన ఉట్కూరు, మక్తల్ డిస్ట్రిబ్యూషన్/ రిసెప్షన్ సెంటర్లను ఆమె తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తొలి, రెండో విడత ఎన్నికల పోలింగ్ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగించడంలో అధికారులు, పోలింగ్ సిబ్బంది కృషి అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. అయితే చివరి దశలో ఎన్నికల పోలింగ్ జరిగే ఊట్కూరు మక్తల్, మాగనూరు, కృష్ణా నర్వ మండలాల పరిధిలో ఇటీవల జరిగిన రెండు విడతల పోలింగ్ బూత్‌ల కంటే ఎక్కువ ఉన్నాయని, పోలింగ్ సిబ్బంది కూడా ఎక్కువగా నే ఉన్నారని అన్నారు. బుధవారం జరిగే పోలింగ్ లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె తెలిపారు. పోలింగ్ సామాగ్రి తీసుకున్న వెంటనే ముందుగా పీవోలు, ఓపివోలు బ్యాలెట్ పత్రాలను సరి చూసుకోవాలని, చెక్ లిస్టులో ఉన్న సామాగ్రి అంతా ఉందో లేదో ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకోవాలని సూచించారు.

ఇతర జిల్లాలలో బ్యాలెట్ పత్రాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయని, మన జిల్లాలో అలాంటి పొరపాటు జరగకుండా సిబ్బంది జాగ్రత్తగా పోటీలో ఉన్న అభ్యర్థులకు సరిపడా గుర్తులు ఉన్నాయా లేదా సరిగ్గా చెక్ చేసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను ఆమె పరిశీలించి, సామగ్రి పంపిణీ ప్రక్రియ సక్రమంగా సాగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారిగా వేరు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని, ఎన్నికల సిబ్బంది లతో మాట్లాడి పలు సూచనలు చేశారు.

పోలింగ్ కేంద్రాలలో విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు. కృష్ణాలో 21847 మాగనూరులో 19145 మక్తల్ లో 43,701 నర్వలో 26,175 ఊట్కూరులో 41,780 మొత్తం 1,52,648 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు.పిఓపిఓ లు 25 86 మంది 32 మంది జోనల్ ఆఫీసర్లు 29 మంది రోడ్డు ఆఫీసర్లు నియమించినట్లు జిల్లాలో 52 క్రిటికల్ పోలింగ్‌కేంద్రాలలో కాస్టింగ్ నిర్వహిస్తున్నట్లు 1083 పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగిందని కలెక్టర్ సిక్తా పట్నాయక్ వెల్లడించారు.

## కోక బీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

యాదాద్రి, డిసెంబర్ 16: తుంగతుర్తి మాజీ శాసనసభ్యుడు గాదారి కిషోర్ కుమార్ జన్మదినం సందర్భంగా ఈ రోజు మోత్కూరు మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం గ్రామానికి చెందిన కోక బి.ఆర్. ఫౌండేషన్ చైర్మన్ కోక బిక్షం నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలంలోని చెర్వుగట్టు దేవాలయానికి వస్తున్న భక్తులకు తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 మందికి భోజనం ప్యాకెట్లు అందించినట్లు ఆ ఫౌండేషన్ చైర్మన్ కోక బిక్షం తెలిపారు.

గత బీ.ఆర్.ఎస్ ప్రభుత్వ హాయంలో నిరుపేదలకు ఎంతో మంది అండగా నిలిచిన కిషోర్ కుమార్ సేవలు నేటికీ తుంగతుర్తి ప్రజలు మర్చిపోలేదని అన్నారు. కిషోర్ కుమార్‌జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ రోజు చెర్వుగట్టులో అన్న ప్రసాదం చేశారు. బిక్షం నుంచి భోజనం ప్యాకెట్లు అందుకున్న భక్తులు మళ్ళీ బి.ఆర్.ఎస్. రావాలని గాదరి కిషోర్ కుమార్ ఎమ్మెల్యేగా కావాలని శ్రీ జడల రామలింగేశ్వర స్వామి ఆశీస్సులతో కోరుకున్నట్లు బిక్షం చెప్పారు. అన్నం ప్యాకెట్లు అందుకున్నభక్తులు కిషోర్ కుమార్ ను నిండా నూరేళ్ళుగా సుఖ సంతోషాలలో ఉండాలని ఆశీర్వదించినట్లు బిక్షం తెలిపారు.

## భారత ప్రభుత్వానికి రూ.109 కోట్లకుపైగా డివిడెండ్ చెక్కును అందించిన బీహెచ్ఈఎల్

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (బీహెచ్ఈఎల్), సోమవారం డిసెంబర్ 15, 2025న డివిడెండ్ పంపిణీ వేడుకను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి కేంద్ర భారీ పరిశ్రమల శాఖ, ఉక్కు శాఖ మంత్రి శ్రీ హెచ్.డి. కుమారస్వామి హాజరయ్యారు. భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి (భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ), బీహెచ్ఈఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ)తో పాటు కార్యనిర్వాహక డైరెక్టర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రికి రూ.109.98 కోట్ల డివిడెండ్ చెక్కును అందించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన డివిడెండ్ చెల్లింపు, 2023-24 చెల్లింపు కంటే 100% అధికంగా ఉంది.

భారత ప్రభుత్వ ప్రధాన కార్యక్రమాల ద్వారా వికసిత్ భారత్ నిర్మాణంలో బీహెచ్ఈఎల్ కీలక పాత్ర పోషించాలని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి అన్నారు. ప్రముఖ భారీ ఇంజినీరింగ్, తయారీ సంస్థగా.. 'ఆత్మనిర్భర్ భారత్' , 'మేక్ ఇన్ ఇండియా' దార్శనికతను ముందుకు తీసుకెళ్లాలని బీహెచ్ఈఎల్‌కు సూచించారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి



వరంగల్,డిసెంబర్ 16:నర్సంపేట డివిజన్లోని నాలుగు మండలాల్లో మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద సూచించారు. ఎన్నికల నిర్వహణకు వెళ్లే పోలింగ్ సిబ్బంది ప్రయాణ పరిస్థితులను కలెక్టర్ సతీష్ శారద నర్సంపేట, నెక్కొండ, చెన్నారావుపేట, కానాపురం మండలాల్లో పరిశీలించారు.

డివిజన్లోని నర్సంపేట మండలంలో 29 గ్రామపంచాయతీలు సర్పంచ్, 164 వార్డు సభ్యుల(164 లిజీతీట ఎవఎవతీబ)ను ఎన్నుకోవడానికి 22.472 మంది ఓటర్లు ఎన్నుకొనున్నారు. నెక్కొండ మండలంలో 6 గ్రామపంచాయతీల సర్పంచులు ఏకగ్రీవం కాగా, 33 మంది సర్పంచులను 280 వార్డు సభ్యులను 40.210 మంది ఎన్నుకున్నారు.

ఖానాపురం మండలంలో ఒక సర్పంచ్ ఏకగ్రీవం కాగా 20 మంది సభ్యులను 164 వార్డ్ మెంబర్లకు ఎన్నికలు జరగనున్నాయి. చెన్నారావుపేట మండలంలో 29 సర్పంచులను 23 వార్డు సభ్యులను 21.871 మంది ఓటర్లు వారి ఓటు హక్కును(లనీబితినిణ తీతిణష్ట్రబిబ) వినియోగించుకోనున్నారు చెన్నారావుపేట మండలంలోని 35 వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు.

బుధవారం ఉదయం ఏడు గంటల నుండి ఒంటిగంట వరకు నిర్వహించే ఎన్నికలకు ఎన్నికల సిబ్బంది వారి సామాగ్రితో బస్సులలో ఆయా గ్రామ పంచాయతీలకు తరలి వెళ్లారు. దీంతో ఎంపీడీవో కార్యాలయం(ఓఖఆూ నీటటతిఇూవ)లో హడావుడి ఉన్న అధికారులు అబ్జర్వర్లు అందరూ వారికి కేటాయించిన స్థానాలకు బస్సులలో పోలీస్ ఎస్కార్ట్ సహాయంతో తరలి వెళ్లారు. ఉదయం ఏడు గంటల నుండి ఒంటిగంట వరకు ఎన్నికలు జరగనున్నాయి.

# తిరుపతిలో ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్

**-ముంబైలో రూ.14.40 కోట్లతో శ్రీవారి ఆలయం నిర్మాణం**
**-తిరుమలలోని రహదారులకు శ్రీవారి నామాలతో పేర్లు**
**-టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు**

తిరుపతి, డిసెంబర్ 16:టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు బీఆర్ నాయుడు (ఃతీఔజీతిటబీ) అధ్యక్షతన ఇవాళ తిరుమల అన్నమయ్య భవనంలో ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. ఇందులో ముఖ్య నిర్ణయాలు ఇలా ఉన్నాయి. టిటిడి ఆలయాలకు ధ్వజస్తంభం, రథాలు తయారు చేసేందుకు పలమనేరులో 100 ఎకరాలలో దివ్య వృక్షాలు పెంచేందుకు నిర్ణయం. తిరుపతిలోని శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో అత్యాధునిక సౌకర్యాలు కల్పించేందుకు అదనంగా రూ.48 కోట్లు మంజూరుకు ఆమోదం.

టీటీడీ బోర్డు ఎడ్యుకేషన్ సబ్ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా టీటీడీలోని 31 విద్యా సంస్థల్లో డిజిటల్ క్లాస్ రూమ్‌లు(ఆతిణతిబిజీశ్రీ అశ్రీజీబబ ఖీనీనీఎబ) , సీసీ కెమెరాలు, కంప్యూటర్లు, అందుకు అవసరమైన సాఫ్ట్‌వేర్‌లు, అవసరమైన సిబ్బంది, తదితర సౌకర్యాలను కల్పించేందుకు ఆమోదం.

ముంబైలోని బాంద్రా ప్రాంతంలో రూ.14.40 కోట్లతో శ్రీవారి ఆలయం నిర్మాణానికి ఆమోదం.

భక్తుల సౌకర్యార్థం తిరుపతిలోని 20 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ నిర్మాణానికి ప్లానింగ్ కొరకు, ఆర్కిటెక్ట్ నియామకానికి ఆమోదం.

దాతల కాటేజీల నిర్వహణ, నిర్మాణాలపై నూతన సమగ్ర విధానం తీసుకురావాలని నిర్ణయం.

తిరుపతి జిల్లా తలకోనలోని శ్రీ సిద్దేశ్వర స్వామివారి ఆలయ పునః నిర్మాణ పనులలో భాగంగా రెండవ దశలో రూ.14.10 కోట్లు మంజూరు. (మొదటి దశలో ఇదివరకే రూ.4 కోట్లు మంజూరు)

తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో ప్రస్తుతం ఉన్న 2100 హాస్టల్ సీట్లకు అదనంగా మరో 270 హాస్టల్ సీట్లు పెంచాలని నిర్ణయం.టిటిడి ఇంజనీరింగ్ విభాగం లో నాలుగు కేటగిరిలలో ఖాళీగా ఉన్న 60 పోస్టులకు ఇప్పటికే ఇచ్చిన నోటిఫికేషన్ ఆధారంగా త్వరలో భర్తీ చేసేందుకు నిర్ణయం.



తిరుపతిలో టీటీడీ నిర్వహిస్తున్న రోడ్ల నిర్వహణ, మరమ్మతులు, వీధి దీపాల నిర్వహణ కొనసాగించాలని నిర్ణయం.

శ్రీవారి పోటులో నిబంధనల మేరకు నూతనంగా 18 పోటు సూపర్‌వైజర్ (పాచక) పోస్టులు ఏర్పాటుకు ప్రభుత్వానికి నివేదించాలని నిర్ణయం. తిరుమలలోని రహదారులు, ప్రధాన కూడళ్ళ పేర్లను వైష్ణవ పురాణాలు, ఆళ్వార్లు, అన్నమాచార్య సంకీర్తనల లోని శ్రీవారి నామాలు, తదితర పేర్లతో మార్చేందుకు కమిటీ ఏర్పాటు చేశాం. ఈ కమిటీలో జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం దూర విద్యా కేంద్రం డైరెక్టర్ డా.చక్రవర్తి రంగనాథన్, అన్నమాచార్య ప్రాజెక్ట ప్రత్యేక అధికారి డా.మేడసాని మోహన్, పురాణ ఇతిహాస ప్రాజెక్టు ప్రత్యేక అధికారి డా.డి.ప్రభాకర్ కృషమూర్తిలతో కమిటీ ఏర్పాటు చేశాం. శ్రీవారి ఆలయంలో ఒక ప్రధాన సన్నిధి యాదవతో పాటు అదనంగా మరో సన్నిధి యాదవ పోస్టుల ఏర్పాటు, నిబంధనల ప్రకారం భర్తీకి ఆమోదం. తిరుమలలోను, కాలిబాటలో ఉన్న పురాతన ప్రాశస్త్యం గల నిర్మాణాల పరిరక్షణ కొరకు ప్రత్యేకంగా ఒక విభాగం ఏర్పాటు చేసి, అనుభవం గల అధికారుల నియామకానికి ఆమోదం.రాష్ట్ర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అమలులో ఉన్న మధ్యాహ్న భోజన పథకం తరహాలో టీటీడీ ఎస్వీ జూనియర్ కళాశాల, ఎస్పీడబ్ల్యూ జూనియర్ కళాశాలలో డేస్కాలర్‌లకు మధ్యాహ్న భోజనం అందించాలని నిర్ణయం.

జగిత్యాల జిల్లా కొండగట్టులోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం వసతి సముదాయం నిర్మాణానికి నిర్ణయం.

టీటీడీ అనుబంధ ఆలయాలలో పనిచేస్తున్న 62 మంది అర్చక, పరిచారక, పోటు వర్కర్లు, ప్రసాదం డిస్ట్రిబ్యూటర్లకు వేతనాలు పెంచాలని నిర్ణయం.ఇందులో..అర్చకులకు రూ.25,000/- నుండి 45,000/-, పరిచారకులకు రూ.23,140/- నుండి 30,000/-, పోటువర్కర్లకు రూ.24,279/- నుండి 30,000/- ప్రసాదం డిస్ట్రిబ్యూటర్లకు రూ.23,640/- నుండి 30,000/-కు పెంచడమైనది.

# టిడిఆర్‌ల జారీ వేగవంతం

**-పారదర్శకంగా ప్రక్రియ పూర్తి చేయాలి**
**-నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్**

కర్నూలు డిసెంబర్ 16: నగరంలోని కిడ్స్ వరల్డ్ నుంచి బుధవారపేట బ్రిడ్జి వరకు చేపట్టనున్న రహదారి విస్తరణ పనులకు సంబంధించి టిడిఆర్ బాండ్ల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. ఇవాళ ఉస్మానియా కళాశాల, వడ్డేగేరి ప్రాంతాల్లో రహదారుల విస్తరణకు సంబంధించిన కొలతలను కమిషనర్ పరిశీలించారు.

నగరాభివృద్ధిలో భాగంగా చేపడుతున్న ప్రధాన రహదారుల విస్తరణ పనులు ఎలాంటి ఆలస్యం లేకుండా ప్రారంభించాల్సిన అవసరం ఉందని, ఇందుకు టిడిఆర్ బాండ్ల మంజూరులో పారదర్శకత, వేగం తప్పనిసరిగా ఉండాలని సూచించారు. రహదారి విస్తరణ వల్ల ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు నగరవాసులకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఆస్తి యజమానులకు టిడిఆర్ బాండ్ల జారీ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు తలెత్తకుండా అన్ని నిబంధనలను పాటిస్తూ పూర్తి పారదర్శకతతో చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రహదారి విస్తరణ పనులు నగర అభివృద్ధికి కీలకమని, ఇతర శాఖలతో సమన్వయంతో పని చేసి టిడిఆర్ బాండ్ల జారీని త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, బిల్డింగ్ ఇన్ స్పెక్టర్లు వేమన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# నదుల అనుసంధానంలో పురోగతి, అనుమతులు, నిధులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:జాతీయ ప్రణాళిక (ఎన్‌పీపీ) కింద జాతీయ జలవనరుల అభివృద్ధి సంస్థ (ఎన్‌డబ్ల్యూడీఏ) మొత్తం 30 అనుసంధాన ప్రాజెక్టులను గుర్తించింది. వీటిలో మొత్తం 30 అనుసంధానాలకు సంబంధించి ముందస్తు సాధ్యాసాధ్యాల నివేదికలను (పీఎఫ్ఆర్‌లు), 26 అనుసంధానాలకు సంబంధించి సాధ్యాసాధ్యాల నివేదికలను (ఎఫ్ఆర్), 13 అనుసంధానాలకు సంబంధించి వివరణాత్మక ప్రాజెక్టు నివేదికలను (డీపీఆర్) సంస్థ పూర్తి చేసింది. మొత్తం 30 అనుసంధాన ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిగతులను అనుబంధంలో చూడొచ్చు.

గోదావరి (పోలవరం) – కృష్ణా (విజయవాడ) అనుసంధాన ప్రాజెక్టు జాతీయ ప్రణాళిక (1980)లోని ద్వీపకల్ప విభాగంలో అంతర్భాగం. అనంతరం ఇందిరాసాగర్ పోలవరం ప్రాజెక్టు కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఈ అనుసంధాన వ్యవస్థను స్వాయత్తం చేసుకుంది. ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత, 2014 నాటి ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం కింద ప్రకటించిన పోలవరం సాగునీటి జాతీయ ప్రాజెక్టులో భాగంగా.. ఈ ప్రాజెక్టు పోలవరం ప్రాజెక్టు అథారిటీ పరిధిలోకి వచ్చింది. లింక్ కెనాల్‌లో నీటి సరఫరా అప్పటి నుంచి మొదలైంది.

ఎన్‌పీపీ పరిధిలోని ప్రాజెక్టుల్లో అమలు దశకు చేరిన ఏకైక ప్రాధాన్యతా ప్రాజెక్టు కెన్-బెట్వా అనుసంధాన ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 44,605 కోట్లు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సంస్థ అయిన కెన్-బెట్వా అనుసంధాన ప్రాజెక్టు అథారిటీ (కేబీఎల్‌పీఏ) ద్వారా రూ. 39,317 కోట్ల సాయాన్ని కేంద్రం అందిస్తుంది. ప్రారంభ కార్యకలాపాల్లో ప్రధానంగా భూసేకరణ, పునరావాసం, పర్యావరణ నిర్వహణ ప్రణాళిక అమలుపై దృష్టి సారించారు. ఈ ప్రాజెక్టు 2030 నాటికి పూర్తి కావాల్సి ఉంది. ప్రాజెక్టులో ప్రధాన భాగమైన దౌధన్ ఆనకట్ట నిర్మాణ పనులు ఇప్పటికే మంజూర య్యాయి.

చంబల్ నదీ వ్యవస్థను మరింత సానుకూలంగా వినియోగించుకోవడం కోసం.. ఈఆర్‌సీపీని పీకేసీ అనుసంధాన పథకంతో ఏకీకృతం చేయడంపై అధ్యయనం చేశారు. తద్వారా సవరించిన పీకేసీ అనుసంధాన పథకాన్ని రూపొందించారు. అనంతరం నదుల అనుసంధానంపై ప్రత్యేక కమిటీ (ఎస్సీఐఎల్ఆర్) ద్వారా దీనిని జాతీయ ప్రాధాన్యతా ప్రాజెక్టుగా ప్రకటించారు.

డీపీఆర్ తయారీ కోసం మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖతో ఓ అవగాహన ఒప్పందంపై సంతకం చేశాయి. సంబంధిత రాష్ట్రాల గౌరవ ముఖ్యమంత్రులు, గౌరవ కేంద్ర జలశక్తి శాఖ మంత్రి ఓ ఒప్పంద అంగీకార పత్రం (ఎంవోఏ)పై సంతకాలు చేశారు. రాజస్థాన్ భాగాలకు సంబంధించిన డీపీఆర్‌లను కేంద్ర జల సంఘం సమీక్ష కోసం ఇ-పీఏఎంఎస్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేశారు.

ఈ అనుసంధాన పథకం కింద ఉన్న మూడు అనుసంధాన పథకాలకు సంబంధించిన డీపీఆర్‌లు తయారు చేసి, సంబంధిత రాష్ట్రాలతో నిరంతర చర్చల అనంతరం.. మధ్యంతర ఏర్పాటుగా కృష్ణా బేసిన్‌లో బెడ్తి వార్దా అనుసంధానం ద్వారా నీటిని చేర్చే ప్రతిపాదనతో పాటు, గోదావరి నుంచి దాదాపు 4189 ఎంసీఎం నీటిని మళ్లించే ప్రతిపాదనను రూపొందించారు. సాంకేతిక సాధ్యాసాధ్యాల నివేదిక (టీఎఫ్ఆర్), ముసాయిదా డీపీఆర్, ఈ ప్రతిపాదన అమలు కోసం ఒప్పంద అంగీకార పత్ర (ఎంవోఏ) ముసాయిదాలను ఎన్‌డబ్ల్యూడీఏ రూపొందించి, సంబంధిత రాష్ట్రాలకు అందించింది.

సాధ్యాసాధ్య నివేదికలు, వివరణాత్మక ప్రాజెక్టు నివేదికల (డీపీఆర్) రూపకల్పన సమయంలోనే ప్రతి నదీ అనుసంధాన ప్రాజెక్టుకూ పర్యావరణ ప్రభావ అంచనా (ఈఐఏ) నిర్వహించారు. ఈ అధ్యయనం భౌతిక, జీవ, సామాజిక – ఆర్థిక వాతావరణంపై ప్రాజెక్టు చూపగల సానుకూల, ప్రతికూల ప్రభావాలను క్రమపద్ధతిలో అంచనా వేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రణాళిక, నిర్ణాయక ప్రక్రియల్లో పర్యావరణ అంశాలను ఏకీకృతం చేసేలా చూస్తుంది.

కెన్ – బెట్వా అనుసంధాన ప్రాజెక్టు (కేబీఎల్పీ) విషయానికి వస్తే.. పర్యావరణ ప్రభావ అంచనా (ఈఐఏ) పూర్తై, పర్యావరణ అనుమతి మంజూరైంది. కేబీఎల్పీకి సంబంధించి.. ఆవాస నాణ్యతను మెరుగుపంచడానికి, పక్కనే ఉన్న రక్షిత ప్రాంతాలను అనుసంధానిస్తూ కీలక వన్యప్రాణి కారిడార్ల నిర్వహణకు, అలాగే పులులు, రాబందులు, ఘరియళ్ల వంటి ప్రధాన జాతుల సమగ్ర పరిరక్షణ, నిర్వహణను సులభతరం చేయడానికి సమీకృత ప్రకృతి వనరుల నిర్వహణ ప్రణాళిక (ఐఎల్ఎంపీ)ను రూపొందించారు. పన్నా టైగర్ రిజర్వ్‌తోపాటు దాని చుట్టుపక్కల ఉన్న పర్యావరణ సునిశిత ప్రాంతాల్లో జీవవైవిధ్య పరిరక్షణను ప్రోత్సహించడం కూడా ఐఎల్ఎంపీ లక్ష్యం.

ఐఎల్ఎంపీని క్రమబద్ధంగా, నిర్దిష్ట కాలపరిమితి లోపు అమలు చేయడం లక్ష్యంగా మధ్యప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన గ్రేటర్ పన్నా ల్యాండ్‌స్కేప్ కౌన్సిల్ (జీపీఎల్‌సీ) ఏర్పాటైంది. దౌధన్ ఆనకట్ట నిర్మాణం కోసం.. భూసేకరణ, పునరావాసం, పునరుద్ధరణలో న్యాయబద్ధమైన పరిహారం, పారదర్శకత హక్కు చట్టం-2013 (ఆర్ఎఫ్‌సీటీఎల్ఏఆర్ చట్టం- 2013) ప్రకారం మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేపడుతోంది. ఈ ప్రాజెక్టు వల్ల దాదాపు 7193 కుటుంబాలు ప్రభావితమవుతాయని సెక్షన్ 11 నోటిఫికేషన్ జారీ చేసిన సమయంలో అంచనా వేశారు. ఒక ప్రత్యేక పునరావాస, పునరుద్ధరణ ప్యాకేజీని మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఆమోదించింది.

పోలవరం సాగునీటి ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతోంది. గోదావరి (పోలవరం) ? కృష్ణ (విజయవాడ) అనుసంధాన ప్రాజెక్టు కూడా ఇందులో ఉంది. కేంద్ర ప్రభుత్వం దీనికి ఆర్థిక సాయాన్ని అందిస్తోంది. పోలవరం సాగునీటి ప్రాజెక్టు కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇప్పటివరకు అందించిన మొత్తం కేంద్ర సాయం/ ఆర్థిక చేయూత రూ. 20,658 కోట్లు.

కెన్ బెట్వా అనుసంధాన ప్రాజెక్టుకు సంబంధించి.. కేబీఎల్‌పీ కోసం రూ. 4469.41 కోట్ల బడ్జెట్ కేటాయింపులు చేయగా.. గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో అయిన వాస్తవిక వ్యయం రూ. 3969.79 కోట్లు.

నదుల అనుసంధాన ప్రాజెక్టుల అమలులో రాష్ట్రాల సహకారం అత్యంత కీలకం. రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయ సాధన అత్యంత సవాలుతో కూడిన పని. ఇది అంతర్రాష్ట్ర సమస్యలు, భూసేకరణ లేదా చట్టబద్ధమైన అనుమతుల వంటి కారణాల వల్ల నదుల అనుసంధాన ప్రాజెక్టుల అమలులో జాప్యానికి కారణమవుతుంది. నీటి కేటాయింపు, అంతర్రాష్ట్ర నదుల అనుసంధానం, తమ ప్రస్తుత నీటిపారుదల, విద్యుత్ అవసరాలపై చూపే ప్రభావం గురించి రాష్ట్రాలకు ఆందోళనలున్నాయి. కొన్ని ప్రాజెక్టులకు అంతర్జాతీయ కోణాలున్నాయి. వాటికి పొరుగు దేశాల సహకారం అవసరమవుతుంది.

అంతర్రాష్ట్ర నదీ అనుసంధానం కోసం రాష్ట్రాల మధ్య సహకారం కీలకమైనది. సమన్వయంతో అమలయ్యేలా చూసేందుకు.. భారత ప్రభుత్వం సంబంధిత రాష్ట్రాలతో ఏకాభిప్రాయాన్ని పెంపొందించడంలో క్రియాశీలంగా నిమగ్నమై ఉంది. వారి అభిప్రాయాలను తెలుసుకుని ఆందోళనలు, భయాలను పరిష్కరించేలా సంప్రదింపుల విధానాన్ని అవలంబిస్తోంది. పీఎఫ్ఆర్, ఎఫ్ఆర్, డీపీఆర్‌లు సహా ఎన్‌డబ్ల్యూడీఏ రూపొందించిన అన్ని అధ్యయన నివేదికలను.. అభిప్రాయ సేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వాలతో పంచుకుంటారు. రాష్ట్రాల అభిప్రాయాలకు వాటిలో స్థానం కల్పిస్తారు.

ఎన్‌డబ్ల్యూడీఏ సొసైటీ (గౌరవ జలశక్తి శాఖ మంత్రి అధ్యక్షతన), ఎన్‌డబ్ల్యూడీఏ నిర్వహణ సంస్థ (జల వనరుల కార్యదర్శి అధ్యక్షతన), నదుల అనుసంధానంపై ప్రత్యేక కమిటీ (ఎస్సీఐఎలఆర్), నదుల అనుసంధానం కోసం టాస్క్‌ఫోర్స్ (టీఎఫ్ఐఎల్ఆర్) వంటి కీలక నిర్ణాయక వేదికల్లోనూ రాష్ట్రాలకు భాగస్వామ్యం ఉంటుంది. ఈ వేదికలు ప్రత్యేక సంప్రదింపు సమావేశాలతోపాటు.. క్రియాశీల భాగస్వావ్యాన్ని, రాష్ట్రాలకు సంబంధించిన నిర్దిష్ట సమస్యల పరిష్కారాన్ని సులభతరం చేస్తాయి. తద్వారా, అనుసంధాన పథకాలను సకాలంలో, సహకారంతో అమలు చేయడానికి వీలు కల్పిస్తాయి.

# కాంగ్రెస్ ఎమ్మెల్యేల బెదిరింపులకు భయపడవద్దు.. కొత్త సర్పంచ్‌లకు కేటీఆర్ భరోసా



హైదరాబాద్, డిసెంబర్ 16:తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు అధికార మదం తలకెక్కిందని, ప్రజలను మరియు ప్రజాప్రతినిధులను చంపేస్తామంటూ బరితెగించి మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఖానాపూర్, షాద్ నగర్ నియోజకవర్గాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ వారికి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలపై సుదీర్ఘంగా ప్రసంగించారు.

“కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తున్నారు. ఒక ఎమ్మెల్యే అయితే ‘నన్ను ఓడించి చంపేస్తే.. నేను మిమ్మల్ని గెలిచి చంపేస్తా’ అని బహిరంగంగా బెదిరింపులకు దిగుతున్నారు. ఎమ్మెల్యేల ప్రవర్తన చూసి కాంగ్రెస్ కార్యకర్తలు కూడా గ్రామాల్లో అరాచకాలు చేస్తున్నారు. సర్పంచులు ఎవరూ ఇలాంటి బెదిరింపులకు లొంగ వద్దు. ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వకపోవడానికి ఈ ఎమ్మెల్యేలు ఎవరు అవి వాళ్ల అబ్బ సొత్తు కాదు.. వాళ్ల అత్త సొత్తు కాదు. రేవంత్ రెడ్డి ఏమైనా తన భూములు అమ్మి గ్రామాలకు నిధులిస్తున్నారా అని ప్రశ్నించారు. ప్రజల పైసలతో కడుతున్న ఇళ్లకు అర్హులను ఎంపిక చేసే పూర్తి అధికారం గ్రామ సభలకు, సర్పంచులకే ఉంటుంది. ఎవడైనా అడ్డుతగిలితే తాట తీసి లైన్ లో పెట్టండి” అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలకే నిధులు దిక్కులేక ప్రపంచబ్యాంకుకు ఉత్తరాలు రాస్తున్నారని, అలాంటి సర్పంచ్‌లకు ఏం ఇస్తారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రెండు సంవత్సరాల్లో ఒక్క రూపాయి కూడా గ్రామ పంచాయితీలకు ఇవ్వని కాంగ్రెస్, ఇప్పుడు ఎలా గ్రామాలకు నిధులు ఇస్తారని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ నేతలు తమ ఇండ్లు భూములు అమ్మి నిధులివ్వడం లేదని, ప్రజల సొమ్ములకు ధర్మకర్తలు మాత్రమే అని గుర్తుంచుకోవాలని కేటీఆర్ హెచ్చరించారు.

గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులు ఎవరి భిక్ష కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ఐదు అంచెల పాలనలో గ్రామ పంచాయతీలకు స్వయం ప్రతిపత్తి ఉందని గుర్తు చేశారు. “కేంద్ర ఫైనాన్స్ కమిషన్ నుంచి రావాల్సిన రూ. 3,500 కోట్ల నిధుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసి, రిజర్వేషన్లను 24% నుంచి 17%కి తగ్గించి హడావుడిగా ఎన్నికలు జరిపింది. ఫైనాన్స్ కమిషన్ నిధుల్లో 70 శాతం నేరుగా గ్రామ పంచాయతీలకే రావాలి. ఆ నిధులను ఆపే హక్కు ఏ ముఖ్యమంత్రికి గానీ, ఎమ్మెల్యేకు గానీ లేదు. మీ హక్కుల కోసం కొట్లాడండి, బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుంది” అని హామీ ఇచ్చారు. ఇందుకోసం జిల్లాకొక ప్రత్యేక లీగల్ సెల్ ఏర్పాటుతోపాటు, స్థానిక ప్రజాప్రతినిధులకు ప్రత్యేక శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు.

కేసీఆర్ పాలనలో పల్లెలు పచ్చగా ఉండేవని, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో అనాథలయ్యాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. “కేసీఆర్ హయాంలో ప్రతి గ్రామానికి ట్రాక్టర్, ట్యాంకర్, నర్సరీ, వైకుంఠ ధామం వచ్చాయి. తెలంగాణ పల్లెలు దేశానికే ఆదర్శంగా నిలిచి 30 శాతం జాతీయ అవార్డులు గెలుచుకున్నాయి. కానీ నేడు పరిస్థితి దారుణం. ట్రాక్టర్లకు డీజిల్ పోయించే దిక్కు లేదు. రైతులు యూరియా కోసం లైన్లలో నిలబడి బాధలు పడుతున్నారని, ఆ చెప్పుల లైన్లు కనపడితే ప్రభుత్వం పరువు పోతుందని ముఖ్యమంత్రి తెలివిగా ‘యూరియా యాప్’ అనే కొత్త స్కీమ్ తెచ్చారు. షాపులో దొరకని యూరియా యాప్‌లో దొరుకుతుందా?” అని ఎద్దేవా చేశారు.

**మళ్ళీ వచ్చేది మన ప్రభుత్వమే**

సర్పంచ్ ఎన్నికల కోసం ముఖ్యమంత్రి స్వయంగా జిల్లాలు తిరుగుతూ ప్రచారం చేయడం చరిత్రలో ఎన్నడూ లేదని కేటీఆర్ విమర్శించారు. ఎన్టీఆర్, వైఎస్ఆర్, కేసీఆర్ వంటి నాయకులు ఏనాడూ సర్పంచ్ ఎన్నికల కోసం రోడ్ల మీద పడలేదన్నారు. రేవంత్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని, అందుకే విజయోత్సవాల పేరుతో పరోక్ష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. “ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉండేది ఇంకో రెండేళ్లే. మళ్ళీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే. మీరు ఐదేళ్ల కోసం గెలిచారు, మిగిలిన సగం కాలం మన ప్రభుత్వంలోనే అభివృద్ధి పనులు చేసుకుంటారు. ఖానాపూర్, షాద్ నగర్ గడ్డపై మళ్ళీ గులాబీ జెండా ఎగురడం ఖాయం” అని ధీమా వ్యక్తం చేశారు.

# రూ.1200 కోట్ల విద్యుత్ రాయితీ

## -అప్సడ పాలకవర్గ మండలి ప్రమాణ స్వీకారోత్సవంలో
## -మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి, డిసెంబర్ 16:సర్వే నెంబర్ ఆధారంగా ఆక్వా కల్చర్ రిజిస్ట్రేషన్లు చేసేందుకు చర్యలు తీసుకున్నామని, ఆక్వా రంగానికి 1200 కోట్ల రూపాయల విద్యుత్ రాయితీ ఇస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ పశుసంవర్ధక పాడి పరిశ్రమ మత్స్యశాఖ మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మంగళవారం పెనమలూరులోని రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ వారి కార్యాలయం ప్రాంగణంలో జరిగిన రాష్ట్ర ఆక్వా కల్చర్ అభివృద్ధి అధికార సంస్థ (అప్సడ) పాలకవర్గ మండలి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

అప్సడ పాలకమండలి డైరెక్టర్లుగా దేశం శెట్టి వెంకట లక్ష్మీనారాయణ, లంకె నారాయణ ప్రసాద్, గుత్తికొండ శ్రీ రాజబాబు, మహమ్మద్ నూరుదీన్, విత్తనాల నాగ శ్రీనివాస్, రాచమల్ల మీరయ్య, వంకా కొండబాబు, వేగేశ్న సాయి మనోహర రాజు, వేగేశ్న సత్యనారాయణ రాజుల చేత రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ రామ్ శంకర్ నాయక్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆక్వా రంగం రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన రంగం అని దేశంలో మన రాష్ట్ర వాటా 29% ఉందన్నారు. ఒకప్పుడు ఆక్వా వ్యాపారం చేయాలంటే ఎటు వంటి నిబంధనలు ఉండేవి కావని, ప్రస్తుతం ప్రధానంగా నాణ్యత అంశంపై ఆధారపడి ఉంటుందన్నారు. వ్యవసాయ రంగంలో కానీ, ఆక్వా రంగంలో కానీ ఉత్పత్తికి నాణ్యత ఉంటేనే మంచి ధర లభిస్తుందన్నారు. అప్సడా చైర్మన్ ఉన్న ముఖ్యమంత్రి ఆక్వారంగానికి నాణ్యత, ట్రేసబులిటీ చాలా ముఖ్యమంటా రన్నారు. అందుకు అనుగుణంగానే రైతులు మారాల్సి ఉందన్నారు.

ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందన్నారు. అమెరికా అధ్యక్షులు ట్రంప్ తీసుకున్న నిర్ణయాల వలన ఆక్వా రంగంలో చాలా ఆందోళన కలిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కొద్ది రోజులు ఆ సమస్యను ఎలా అధిగమించాలని, ఆక్వా రంగం ఎలా నిలదొక్కుకోవాలని ఆలోచించారన్నారు. ఎన్ని రకాల సమస్యలు వచ్చినా ఆక్వా రంగం సంతోషంగా ఉందంటే అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకున్న చొరవ అభినందనీయమన్నారు. ఆక్వారంగానికి ఒక విధానం కానీ, పద్ధతి కానీ లేదని, కోడిగుడ్లకు ఎలా మార్కెటింగ్ చేశారో అదేవిధంగా ఆక్వార ంగానికి కూడా ఒక సంస్థను తయారుచేసే ప్రయత్నంలో ఉన్నామన్నారు.

ఎక్కడబడితే అక్కడ ఆక్వా చెరువులు తవ్వుతున్నారని, అక్కడ కాలుష్యం ఉందో లేదో తెలియని పరిస్థితి అన్నారు. ఒక నిర్ణీత కాల వ్యవధి పెట్టుకొని చేపల చెరువులు కానీ, రొయ్యల చెరువులు కానీ ఏర్పాటు చేసుకొని రికార్డు చేయాల్సి ఉంటుందన్నారు. ఇదివరకు రిజిస్ట్రేషన్ చేసేవారు కాదని ఇప్పుడు రిజిస్ట్రేషన్ చాలా ముఖ్యమన్నారు. తాము అధికారంలోకి వచ్చాక చాలా సులభంగా రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు కల్పించామన్నారు. ఇప్పటికీ 49% ఆక్వా రంగం రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు

ఆక్వా రంగానికి జలవనరుల శాఖ, విద్యుత్ శాఖ వంటి శాఖలతో సంబంధం ఉంటుందని కేవలం మత్స్యశాఖ సమస్యలైతే పరిష్కరిస్తున్నాం కానీ, ఇతర శాఖలతో ముడిపడి ఉన్నప్పుడు అందరితో ఒక ప్రత్యేక కమిటీ వేసి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. సర్వే నెంబర్ ఆధారంగా రిజిస్ట్రేషన్లు చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. ఈనెల 17వ తేదీ బుధవారం నుండి ఆదేశాలు అమల్లోకి వస్తాయన్నారు. అంతేకాకుండా జియో ట్యాగింగ్ కూడా చేస్తున్నామని ఏ సర్వే నెంబర్లు ఎన్ని ఎకరాలు ఏ రైతు రొయ్యల, చేపల సాగు చేస్తున్నారు అనే వివరాలు పూర్తిగా ఉంటాయన్నారు.

రాష్ట్రంలో చాలా సమస్యలు బాధలు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఆక్వా జోను లేదా ఆక్వాఏతర జోను అనే దానితో సంబంధం లేకుండా ఆక్వారంగాన్ని విడిచిపెట్టకుండా, నష్టం రాకుండా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారందరికీ 800 కోట్ల రూపాయల నుండి 1200 కోట్ల రూపాయల విద్యుత్ సబ్సిడీ పెంచి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నామన్నారు. రాష్ట్రంలోని ఉభయగోదావరి జిల్లాలు, ప్రకాశం, కృష్ణ జిల్లాల్లో నూరు శాతం ఆక్వా రంగం రిజిస్ట్రేషన్ కావాలని ఎక్కడ కాకపోయినా మత్స్యశాఖ కమిషనర్ దృష్టికి గాని కో చైర్మన్ దృష్టికి గాని తీసుకురావాలన్నారు.

రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేందుకు ముందుకు రావాలని మారకపోతే చాలా సమస్యలు వస్తాయన్నారు. కృత్రిమ మేధా (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ద్వారా ఏ చెరువులో ఏ సమస్య ఉంది దాని నియంత్రణ ఎలా చేయాలి అనే పరిస్థితి తెలుసుకో వచ్చన్నారు. రాష్ట్ర ఆక్వాకల్చర్ అభివృద్ధి అధికార సంస్థ (అప్సడా) కో చైర్మన్ ఆనం వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ ఆక్వారంగానికి ట్రేసబులిటీ చాలా ముఖ్యమని, ఆ సమస్య కేవలం మత్స్యశాఖ వలననే పరిష్కారం కాదని రెవెన్యూ క్లియరెన్స్ అవసరం ఉందన్నారు. ఈహెచ్చి జిల్లాలలో ఎక్కువగా ఉందనీ, దీంతో రైతులు నష్టపోతున్నారన్నారు. దానిని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి చెరువుల్లో కాలుష్యం ఎక్కువ అవుతుందని ఏ విధంగా తగ్గించాలనే అంశంపైన జలవనరుల శాఖ మంత్రితో చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. ట్రేసబులిటీ సమస్యకు సంబంధించి సంబంధిత మంత్రులతో సమావేశం నిర్వహించితే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. విద్యుత్ రాయితీ గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటన చేస్తారన్నారు.

రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ అప్సడా చైర్మన్గా రాష్ట్ర ముఖ్యమంత్రి, వైస్ చైర్మన్గా మంత్రివర్యులు సారథ్యంలో కోస్తా తీర ప్రాంతాల్లో స్వయం ఉపాధికి ఎంతగానో తోడ్పడుతున్నారన్నారు. తాను కూడా ఆక్వా రైతుగా ఉంటూ వృద్ధి చెందానని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆక్వారంగానికి విద్యుత్ చార్జీలు తగ్గించారన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ఆక్వా రైతులకు అన్ని రకాల ప్రోత్సాహకాలు అందిస్తున్నామన్నారు.

ఏపీఐఐసి చైర్మన్ రామరాజు మాట్లాడుతూ కోస్తా తీర ప్రాంతంలో ఆక్వా, ఆక్వాయేతర జోన్లని కాకుండా అన్నిటికీ అనుమతులు వచ్చే విధంగా చూడాలన్నారు. అమెరికా టారిఫ్ వలన ఆక్వా రంగం చాలా నష్టపోయి ందన్నారు.ఆక్వా రైతులకు ఇబ్బంది కలగకుండా ఆక్వా ఉత్పత్తుల ఎగుమతి చేసేందుకు అన్ని చర్యలు రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకుంటున్నారన్నారు. ఆక్వారం గంలో భూమి యజమానుల అనుమతి సమస్య ఉందని అలా కాకుండా సర్వే నెంబర్లతో అనుమతి ఇచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్ రామ్ శంకర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి దేశంలో మన రాష్ట్ర ఆక్వారంగాన్ని అగ్రగామిగా నిలిపేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 6 లక్షల ఎకరాల్లో ఆక్వా కల్చర్ సాగు చేస్తున్నారని, అంచలంచలుగా 30 లక్షల ఎకరాలకు పెంచుకునేందుకు, మత్స్యకారుల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు, స్థూల ఆదాయం కూడా పెరిగే దిశగా రైతులందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్కాబ్ చైర్మన్ నవీన్, పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్, కాకినాడ శాసనసభ్యులు కొండబాబు అదనపు డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణ ఎన్టీఆర్ జిల్లాల మత్స్యశాఖ అధికారులు సిబ్బంది, పలువురు ఆక్వా రైతులు పాల్గొన్నారు.

# భారత రాష్ట్రపతి నుంచి జాతీయ ఇంధన సంరక్షణ అవార్డు-2025ను అందుకున్న మియానా రైల్వేస్టేషన్

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:ఇంధన సంరక్షణలో భారతీయ రైల్వే కీలక ఘట్టాన్ని చేరుకుంది. జాతీయ ఇంధన సంరక్షణ దినోత్సవం సందర్భంగా మధ్యప్రదేశ్‌లోని గుణ జిల్లాలో మియానా రైల్వే స్టేషన్‌కు జాతీయ ఇంధన సంరక్షణ అవార్డు -2025ను గౌరవ రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము అందజేశారు. పశ్చిమ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీమతి శోభనా బందోపాధ్యాయ ఈ అవార్డును అందుకున్నారు. రవాణా విభాగం (రైల్వేస్టేషన్)లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన యూనిట్‌గా మియానా రైల్వేస్టేషన్‌కు గుర్తింపు లభించింది.

ఈ అవార్డును ఎనర్జీ ఎఫిషియెన్సీ బ్యూరో అందిస్తుంది. ఇంధన సంరక్షణలో అత్యుత్తమ కృషి చేసినందుకు ఈ పురస్కారం ద్వారా సత్కరిస్తుంది. ఎల్ఈడీ లైటింగ్, బీఎల్‌డీసీ ఫ్యాన్లు, 30 నుంచి 70% స్మార్ట్ లైటింగ్ సర్క్యూట్ ఆపరేషన్ వ్యవస్థలను సమర్థవంతంగా ఉపయోగించినందుకుగానూ మియానా రైల్వేస్టేషన్‌ను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ చర్యల ద్వారా 9,687 యూనిట్ల విద్యుత్ ఆదా చేయగలిగింది. దీనిద్వారా ఇంధన సామర్థ్యం, సుస్థిరాభివృద్ధిపై భారత రైల్వే దృష్టి సారిస్తుందని స్పష్టమవుతోంది.ఇంధన పొదుపు, వ్యయ నియంత్రణ, పర్యావరణ అనుకూల కార్యకలాపాలకు భారతీయ రైల్వే ప్రాధాన్యతనిస్తుంది. ఈ విధానాల సమర్థవంతమైన అమలు, సుస్థిరాభివృద్ధికి మియానా రైల్వేస్టేషన్ ఆదర్శంగా నిలిచింది.

# ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌కి ఘన స్వాగతం..



ఖమ్మం, డిసెంబర్ 16:తిరుపతి రెండు రోజుల పర్యటనలో భాగంగా ఈ రోజు రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కి రేణిగుంట విమానాశ్రయంలో తిరుపతి జిల్లా ఎస్పి ఎల్. సుబ్బరాయుడు, ఐపిఎస్ ఘనంగా స్వాగతం పలికారు.

# ఎన్నికల నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : సీపీ సునీల్ దత్

ఖమ్మం, డిసెంబర్ 16: మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సింగరేణి మండలంలోని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మంగళవారం సందర్శించారు. ముందుగా కారేపల్లిలో గల పోలింగ్ కేంద్రంలో బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ప్రతి ఒక్కరు సమన్వయం పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. శాంతియుత ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బందికి అభ్యర్థులు, స్థానిక ప్రజలు, రాజకీయ నాయకులు సహకారం అందించాలన్నారు. సెక్షన్ 163 ః బీఎన్ఎస్ఎస్ యాక్ట్ అమల్లో ఉన్నందున ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదన్నారు. నిబంధన అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# హస్తలేఖనం మెరుగుపడితే మార్కులు మెరుగవుతాయి



నిజామాబాద్,డిసెంబర్ 16:ఆర్మూర్ పట్టణ శివారులో గల గాంధీ నగర్ లోని ఆక్స్ఫర్డ్ పాఠశాలలో చేతిరాత శిక్షణ శిబిరాన్ని ప్రారంభించడం జరిగిందని ఈ శిబిరం 10 రోజులపాటు కొనసాగుతుందని పాఠశాల కరస్పాండెంట్ మానస గణేష్ తెలిపారు. శిక్షణ శిబిరానికి బోధకులుగా ప్రముఖ చేతిరాత నిపుణులు డోంగరి రమేష్ హాజరై మాట్లాడుతూ పరీక్షలు రాసేటప్పుడు చేతిరాత అందంగా కనబడితే మార్కులు పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని అన్నారు.

మంచి చేతిరాత వల్ల ఏకాగ్రత ఆత్మవిశ్వాసం ఆలోచన స్పష్టత పెరుగుతాయని అన్నారు. చేతిరాత సాధన ద్వారా మెదడు సమన్వయం జ్ఞాపకశక్తి సహనం పెరుగుతాయని, వాటితో పాటు పరీక్షల్లో మంచి మార్కులు సాధించేందుకు దోహదపడుతుందని తెలిపారు. సరైన విధానంలో క్రమమైన అభ్యాసం చేస్తే అందరు విద్యార్థులు అందంగా రాయగలరని, తెలివి ఎక్కువగా ఉన్న విద్యార్థులు తక్కువగా ఉన్న విద్యార్థులు అనే తేడా లేకుండా చేతిరాత ఒక అభ్యా సంతో అభివృద్ధి చెందే నైపుణ్యమని పేర్కొన్నారు.

విద్యార్థులు రాసేటప్పుడు కూర్చునే విధానము పెన్ను పట్టుకునే తీరు అక్షరాల మధ్య అంతరం అక్షర నిర్మాణం పై దృష్టి పెట్టే విధానంపై మెలకువలను నేర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మానస గణేష్ మాట్లాడుతూ.. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ఇలాంటి నైపుణ్యాలు అభివృద్ధి చెందే కార్యక్రమాలు పాఠశాలలలో నిరంతరంగా చేపడుతామని ఆయన అన్నారు. ఈ చేతిరాత శిబిరం పది రోజుల పాటు కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల పాలనాధికారిని పద్మ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

మంచిర్యాల డిసెంబర్ 16: భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ఓటు హక్కు కల్గిన ప్రతి ఒక్కరు సద్వినయోగం చేసుకోవా లని మంచిర్యాల డీసీపీ ఏ భాస్కర్ కోరారు. చెన్నూరు (కిష్టంపేట )ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల స్ట్రాంగ్ రూమ్‌ను మంచిర్యాల డీసీపీ సందర్శించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడోవిడత ఎన్నికల్లో భాగంగా చెన్నూరు నియోజక వర్గంలోని ఐదు మండలాలకు గాను 102 గ్రామపంచాయతీలకు బుధవారం ఎన్నికల పోలింగ్ కేంద్రాలలో జరుగనున్న దృశ్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ప్రశాంతవాతావరణంలో ప్రజలు తమతమ ఓటు హక్కును వినియోగించుకొనే విధంగా పోలీసు సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సమస్యాత్మకంగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు డీసీపీ పేర్కొన్నారు.

# ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సహకరించాలి : కలెక్టర్ నారాయణరెడ్డి



హైదరాబాద్, డిసెంబర్ 16:మూడవ విడత పంచాయతీ ఎన్నికలు సజావుగా నిర్వహించుకునేందుకు అధికారులకు ఓటర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. ఈనెల 17న జరిగే మూడవ విడత పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన అధికారులతో మంగళవారం దండేటికార్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన ఎన్నికల సామగ్రి పంపిణీ కార్యక్రమానికి హాజరై వారికి లెక్టర్ తగు సూచనలు చేశారు. ఈసందర్భంగా రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలోని 22గ్రామ పంచాయతీలతో పాటు 206వార్డు సభ్యులకు ఎన్నికలు జరుగనున్నందున అక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఎన్నికల అధికారులు ఎప్పుడికప్పుడు చూడాలని ఆదేశించారు.

గ్రామాలల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద చిన్న చిన్న సమస్యలు తలెత్తినట్లైతే వెంటనే అధికారులు ఆ సమస్యను అక్కడనే పరిష్కరించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వద్ద నిఘా నేత్రాల ద్వారా రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తారని, ఎక్కడ కూడా చిన్న సమస్య తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు అనంతరెడ్డి, బాలశంకర్, కేవీవీ ప్రసాద్‌రావుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా-జోర్డాన్ బిజినెస్ ఫోరంలో ప్రసంగించిన ప్రధానమంత్రి, కింగ్ అబ్దుల్లా

న్యూఢిల్లీ, డిసెంబర్ 16: అమ్మాన్‌లో ఈ రోజు నిర్వహించిన ఇండియా-జోర్డాన్ బిజినెస్ ఫోరాన్ని ఉద్దేశించి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ, జోర్డాన్ రాజు అబ్దుల్లా ఎఎ ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి జోర్డాన్ యువరాజు హుస్సేన్, ఆ దేశ వాణిజ్య, పరిశ్రమల మంత్రి, పెట్టుబడుల మంత్రి కూడా హాజరయ్యారు. రెండు దేశాల మధ్య వ్యాపార సంబంధాలు పెంపొంది ంచుకోవాల్సిన ప్రాధాన్యాన్ని రాజు, ప్రధాని ఇద్దరూ గుర్తించారు. సామర్థ్యాన్ని, అవకాశాలను వృద్ధిగా, సంక్షేమంగా మార్చాలని రెండు దేశాల పారిశ్రామిక వేత్తలను కోరారు. దక్షిణాసియా, పశ్చిమాసియా పరిధి దాటి విస్తరించిన ఆర్థిక కారిడార్‌ను తయారు చేయడానికి జోర్డాన్ స్వేచ్ఛాయుత వ్యాపార ఒప్పందాలను, భారత ఆర్థిక శక్తిని ఏకం చేయాలని జోర్డాన్ రాజు తెలిపారు.

ఈ ఫోరాన్ని ఉద్దేశించి ప్రధానమంత్రి మాట్లాడుతూ.. జోర్డాన్, భారత్ మధ్య నాగరిక సంబంధాలనే బలమైన పునాదులపై నిర్మితమైన శక్తిమంతమైన, సమకాలీన భాగస్వామ్యం ఉందన్నారు. మహారాజు నాయకత్వంలో మార్కెట్లను, ప్రాంతాలను కలిపే, వ్యాపారాన్ని, వృద్ధినీ ప్రోత్సహించే వారధిగా జోర్డాన్ మారిందని ప్రశంసించారు. వచ్చే 5 ఏళ్లలో జోర్డాన్‌తో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 5 బిలియన్ల యూఎస్ డాలర్లకు చేర్చాలని ప్రధాని ప్రతిపాదించారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ దిశగా ప్రయాణిస్తూ.. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ సాధించిన విజయాన్ని ప్రధానమంత్రి తెలియజేశారు. జోర్డాన్‌తో సహా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తన భాగస్వాములకు అంసఖ్యాకమైన వ్యాపార అవకాశాలను భారత్ అందిస్తోందన్నారు. భారత దేశంతో భాగస్వామ్యం ఏర్పాటు చేసుకోవాలని, 1.4 బిలియన్ల వినియోగదారు మార్కెట్, బలమైన తయారీ వ్యవస్థ, స్థిరమైన, పారదర్శకమైన, ఊహించదగిన విధాన వాతావరణం అందించే ప్రయోజనాలను అందుకోవాలని జోర్డాన్ వ్యాపార సంస్థలను ఆహ్వానించారు. ఈ ప్రపంచానికి నమ్మకమైన సరఫరా భాగస్వాములుగా మారేందుకు రెండు దేశాలూ కలిసి పనిచేయాలని ప్రధాని అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ సాధించిన 8 శాతానికి పైగా వృద్ధిని గురించి ప్రస్తావిస్తూ.. ఇది ఉత్పాదకత ఆధారిత పాలన, ఆవిష్కరణల ఆధారిత విధానాల ఫలితమని స్పష్టం చేశారు.

డిజిటల్ ప్రజా మౌలిక వసతులు, ఐటీ, ఫిన్‌టెక్, హెల్త్-టెక్, అగ్రి-టెక్ రంగాల్లో భారత్-జోర్డాన్ వ్యాపార సహకారానికున్న అవకాశాలను ప్రధానమంత్రి వివరించారు. ఈ రంగాల్లో కలిసి పనిచేయాల్సిందిగా రెండు దేశాలకు చెందిన అంకుర సంస్థలను ఆయన కోరారు. ఫార్మా, మెడికల్ పరికరాల రంగాల్లో భారతదేశానికున్న సామర్థ్యం, జోర్డాన్ కున్న భౌగోళిక ప్రాధాన్యంతో పరస్పరం ప్రయోజనం చేకూర్చుకోవచ్చని, ఈ రంగాల్లో పశ్చిమాసియా, ఆఫ్రికా దేశాలకు నమ్మకమైన కేంద్రంగా జోర్డాన్‌ను మార్చవచ్చన్నారు. వ్యవసాయం, కోల్డ్ చెయిన్, ఫుడ్ పార్కులు, ఎరువులు, మౌలిక వసతులు, ఆటోమొబైల్, గ్రీన్ మొబిలిటీ, వారసత్వ, సాంస్కృతిక పర్యాటకం తదితర రంగాల్లో ఉభయపక్షాలకు ఉన్న వ్యాపార అవకాశాలను ప్రధాని వివరించారు. భారత్ అనుసరిస్తున్న హరిత కార్యక్రమాల గురించి వివరిస్తూ.. పునరుత్పాదక ఇంధనం, గ్రీన్ ఫైనాన్సింగ్, డీశాలినేషన్, నీటి పునర్వినియోగ రంగాల్లో భారత్-జోర్డాన్ వ్యాపార సహకారాన్ని విస్తరించుకోవాలని ప్రధానమంత్రి సూచించారు.

మౌలిక వసతులు, ఆరోగ్యం, ఫార్మా, ఎరువులు, వ్యవసాయం, పునరుత్పాదక ఇంధనం, జౌళి, సరకు రవాణా, ఆటోమొబైల్, విద్యుత్, రక్షణ, తయారీ రంగాల్లో రెండు దేశాలకు చెందిన వ్యాపారవేత్తలు ఈ ఫోరంలో పాల్గొన్నారు. రెండు దేశాల మధ్య వాణిజ్య, ఆర్థిక సహకారాన్ని ప్రోత్సహించడంలో భాగంగా ఒప్పందం చేసుకున్న ఫిక్కీ, జోర్డాన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు కూడా ఈ బృందంలో ఉన్నారు.

# రాష్ట్రంలోనే తొలిసారిగా 22ఏ కేసుల పరిష్కారంపై ఏలూరులో ప్రత్యేక వేదిక

**-గత ప్రభుత్వం రాజకీయ కక్షల కారణంగా భూ సమస్యలు పెరిగాయి**
**-జిల్లాలోని 22ం భూ సమస్యలలో 90 శాతం ఈరోజే పరిష్కరిస్తాం**
**-దేవాదాయ భూములు, వంటి వాటిని**
**-1 లేదా2 వారాల్లో పరిష్కారానికి అధికారుల చర్యలు**
**-'మెగా 22ం భూ సమస్యల పరిష్కార వేదిక'లో**
**-వినతులను అక్కడికక్కడే పరిష్కరించిన జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్**




ఏలూరు, డిసెంబర్ 16: రాష్ట్రంలోనే మొదటిసారిగా ఏలూరు జిల్లాలో 22ఏ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక పరిష్కార కార్యక్రమాన్ని చేపట్టిందని, ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఏలూరు జిల్లా మార్గదర్శకం అవుతుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ అండ్ జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో ఇవాళ 'మెగా 22ంభూ సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో పాల్గొని ప్రజలు, రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించి, వాటి పరిష్కారానికి అక్కడికక్కడే చర్యలు తీసుకున్నారు. మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జేసి అభిషేక్ గౌడ, శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్, డా.కామినేని శ్రీనివాస్, పత్సమట్ల ధర్మరాజు, ప్రభృతులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన రాజకీయ కక్షల కారణంగా రాష్ట్రంలో 22ం భూ సమస్యలు అతిపెద్ద సమస్యగా రూపొందాయని, ప్రైవేట్ భూములను కూడా ఉద్దేశ్యపూర్వకంగా 22ం జాబితాలో చేర్చారని, గత ప్రభుత్వ నేతలకు అనుకూలంగా లేని వారి భూములను 22ం, చుక్కలు భూములు వంటి వివాదాస్పద భూముల జాబితాలో చేర్చారన్నారు. దీని కారణంగా సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు రాష్ట్రంలో అతిపెద్ద సమస్యగా గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ శాఖ ప్రక్షాళనకు చర్యలు తీసుకుంటున్నారన్నారు.

22ఏ కింద నమోదైన భూముల్లో జిరాయితీ భూములు ఉండడంతో సదరు భూయజమానులు తమ భూములు అమ్ముకునేందుకు గత కొన్ని సంవత్సరాల నుండి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీటికి శాశ్వత పరిష్కారం అందించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అన్ని జిల్లాలోనూ 22ం కింద పొరపాటుగా నమోదైన భూములను సదరు జాబితా నుండి తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రులను ఆదేశించారన్నారు. జిల్లాలోని 27 మండలాలకు చెందిన రైతులు, ప్రజలు 22ం జాబితాలో పొరపాటుగా నమోదైన భూముల వివరాలను సదరు యజమానులు నుండి ఫిర్యాదులు స్వీకరించేందుకు ఈరోజు కలెక్టరేట్ లో ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమంలో అందిన ప్రతి అర్జీని పరిశీలించి 90శాతం వరకు అదేరోజు పరిష్కరించడం జరుగుతుందన్నారు. దేవాదాయ భూములు వంటి సమస్యలున్న భూములను సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో 1 లేదా 2 వారాలలో తప్పనిసరిగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు.

22ఏ భూ సమస్యల పరిష్కార విషయంలో ఏలూరు జిల్లా రాష్ట్రంలో రోల్ మోడల్ గా నిలుస్తుందని మంత్రి మనోహర్ చెప్పారు. జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ్, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఆర్డీఓలు అచ్యుత్ అంబరీష్, రమణ, జిల్లా సర్వే అధికారి అన్సారీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దేవకీదేవి, కలెక్టరేట్ ఏఓ నాంచారయ్య, జిల్లాలోని 27 మండలాల తహసీల్దార్లు, రెవిన్యూ సిబ్బంది, ప్రభృతులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మెగా క్యాంపునకు ప్రజలనుండి అనూహ్య స్పందన వచ్చింది. ప్రజలు, రైతులు పెద్దఎత్తున వచ్చి తమ భూ సమస్యలపై దరఖాస్తులను అధికారులకు అందించారు. ఇంచార్జ్ మంత్రి, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ తమ భూ సమస్యలపై స్వయంగా దరఖాసులు స్వీకరించి వాటి పరిష్కారాన్ని వెంటనే చర్యలు తీసుకోవడంపై జిల్లాలోని వలు నియోజక వర్గాలకు చెందిన ప్రజలు, రైతులు తమ ఆనందాన్ని, హర్షాన్ని వ్యక్తం చేశారు.

# మావోయిస్టు హింసాత్మక ఘటనలు 89శాతం తగ్గుముఖం : కేంద్ర మంత్రి నిత్యానంద్ రాయ్

న్యూఢిల్లీ, డిసెంబర్ 16: గత 15 సంవత్సరాల్లో వామపక్ష తీవ్రవాదానికి (ఒచిఇ) సంబంధించిన హింసాత్మక సంఘటనలు తగ్గుముఖం 89శాతం వరకు తగ్గుముఖం పట్టాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. 2010లో గరిష్టంగా 1,936 ఘటనలు నమోదవగా.. 2025 నాటికి 222కు చేరాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ లోక్‌సభలో ఓ ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. వామపక్ష తీవ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు తీసుకువచ్చిన జాతీయ విధానం-కార్యచరణ ప్రణాళిక సమర్ధవంతంగా అమలవుతోందన్నారు. పౌరులు, సిబ్బంది మరణాలు 2010లో గరిష్టంగా 1,005 ఉండగా.. 91శాతం తగ్గి 2025 నాటికి 95కు చేరాయని పేర్కొన్నారు. ప్రభావిత జిల్లాల సంఖ్య ఏప్రిల్ 2018లో 126 నుంచి 90కి, జులై 2021లో 70కి, ఏప్రిల్ 2024లో 38కి, ఈ ఏడాది ఏప్రిల్ నాటికి 18, అక్టోబర్ వరకు కేవలం 11కి తగ్గాయన్నారు. ప్రస్తుతం మూడు జిల్లాలు మాత్రమే ప్రభావిత జిల్లాలుగా వర్గీకరించామన్నారు.

గిరిజన, మారుమూల ప్రాంతాల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెట్టడం మావోయిజం మూల కారణాలను పరిష్కరించిందన్నారు. మెరుగైన శాంతిభద్రతలు, భద్రతా పరిస్థితులు, మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు పెట్టుబడుల పెరుగులతో సహా మెరుగైన ఆర్థిక అభివృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించాయన్నారు. మావోయిస్టులు జనజీవన స్రవంతిలో చేరేలా ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్రాలు సమగ్ర లొంగుబాటు-పునరావాస విధానాలను రూపొందించాయన్నారు. ఎస్ఆర్ఈ పథకం కింద లొంగిపోయిన వారి పునరావాసం కోసం రాష్ట్రాలు చేసిన ఖర్చును కేంద్ర ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుందన్నారు. పునరావాస ప్యాకేజీలో ఉన్నత స్థాయి కేడర్‌కు రూ.5లక్షలు, క్యాడర్‌కు రూ.2.5లక్షల తక్షణ గ్రాంట్ ఉంటుందని కేంద్రమంత్రి తెలిపారు. ఈ స్కీమ్‌లో ఆయుధాలు, మందుగుండును అప్పగించినందుకు ప్రోత్సాహకాలు అందిస్తారన్నారు.అదనంగా నచ్చిన వృత్తి, వ్యాపారంలో శిక్షణ ఇచ్చేందుకు మూడు సంవత్సరాల పాటు నెలకు రూ.10వేల ఉపకార వేతనం అందించే సదుపాయం కూడా ఉంటుందన్నారు. రోడ్డు నెట్‌వర్క్ విస్తరణ, టెలికమ్యూనికేషన్ కనెక్టివిటీ మెరుగుదల, విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక సమ్మిళితంపై ప్రత్యేక దృష్టి సారించి, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల కోసం అనేక ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామని కేంద్ర సహాయ మంత్రి వివరించారు. పదేళ్లలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో 656 పోలీస్‌స్టేషన్లు, ఆరేళ్లలో 377 కొత్త ప్రత్యేక పోలీస్ శిబిరాలు ఏర్పాటు చేసిన మావోయిస్టులను సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లు మంత్రి వివరించారు. 14,987 కిలోమీటర్ల రహదారులను నిర్మించడంతో పాటు టెలికమ్యూనికేషన్ కనెక్టివిటీని మెరుగుపరిచే ందుకు 9,118 టవర్లను ఏర్పాటు చేశామన్నారు. నైపుణ్యాభివృద్ధి కోసం 46 పారిశ్రామిక శిక్షణా సంస్థలు, 49 నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ప్రారంభించినట్లు చెప్పారు.

గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన విద్యను అందించడానికి 179 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. పోస్టల్ శాఖ ఆయా జిల్లాల్లో బ్యాంకింగ్ సేవలతో కూడిన 6,025 పోస్టాఫీసులను ప్రారంభించిందని, భౌగోళిక రాజకీయ హింసతో అత్యంత ప్రభావితమైన జిల్లాల్లో 1,804 బ్యాంకు బ్రాంచ్‌లు, 1,321 ఏటీఎంలను ప్రారంభించారన్నారు. అభివృద్ధిని మరింత వేగవంతం చేయడానికి, వామపక్ష తీవ్రవాదంతో అత్యంత ప్రభావితమైన జిల్లాల్లోని కీలకమైన ప్రజా మౌలిక సదుపాయాల లోపాలను పరిష్కరించడానికి ప్రత్యేక కేంద్ర సహాయం (ూఅం) పథకం కింద నిధులను అందజేస్తున్నట్లు వివరించారు. 2017లో ఈ పథకం ప్రారంభమైనప్పటి నుంచి రూ.3,912.98 కోట్లు విడుదల చేసినట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ తెలిపారు.

# ఎమ్మెల్యే కడియంని కలిసిన సర్పంచ్, వార్డు సభ్యులు

జనగాం,డిసెంబర్ 16: ఇటీవల గ్రామపంచాయితీ ఎన్నికల్లో వేపలగడ్డ తండా గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన గుగ్గులోత్ మోతిలాల్ నాయక్ స్టేషన్ ఘనపూర్ అభివృద్ధి ప్రదాత మాజీ ఉప ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ రోజు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, లింగాల జగదీశ్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ ఆధ్వర్యంలో హన్మకొండలోని ఎమ్మెల్యే కడియం శ్రీహరిని వారి స్వగృహంలో కలిసి పుష్పగుచ్చం అందించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈసందర్భంగా నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. గ్రామం అభివృద్ధికి తమ సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.

ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుగులోతు మోతిలాల్, ఉప సర్పంచ్ భూక్య బజ్జి నాయక్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు బానోతు శ్రీను, నాయకులు పెంటపూరి మధుసుధన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ జాత్మల్ నాయక్, సోషల్ మీడియా ఇంచార్జ్ రొయ్య భాస్కర్, రొయ్యల కమలకర్, రొయ్యల కొమురెల్లి భూక్య సేవ్య, దారావత్ తారచంద్, వార్డు సభ్యులు, నాయంకులు, గ్రామస్థులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల గుట్టురట్టు

**-నంద్యాలలో టోలుయెన్ తయారీ**
**-డ్రగ్స్ నెట్ వర్క్ లభ్యం**
**-నార్కోటిక్ బృందం అదుపులో విద్యార్థులు**



అమరావతి, డిసెంబర్ 16:ఆంధ్రప్రదేశ్ లోని నంద్యాల జిల్లా నందికొట్కూరు ఉలిక్కిపడింది. నందికొట్కూరులోని ఓ అపార్ట్ మెంటులో మాదక ద్రవ్యాల తయారీ కేంద్రం గుట్టును హైదరాబాద్ నార్కోటిక్స్ అధికారులు రట్టు చేశారు. ఒక్కసారిగా నందికొట్కూరు ప్రజలు అవాక్కయ్యారు. ఓ కాలేజీలో ఎంబీయే చదువుతున్న విద్యార్థి మాదక ద్రవ్యాల తయారీ సూత్రధారి కావటంతో.. నంద్యాల జనం ఔరా అని ఆశ్చర్యపోయారు. ప్రాథమిక సమాచారం మేరకు, నంద్యాల పట్టణంలోని ఓ ప్రైవేటు కాలేజీ ఎదుట అపార్ట్ మెంటులో ఒక సెలూన్ నడుస్తోంది. ఆపై అంతస్తులో కర్నూలు కేవీకే సుబ్బారెడ్డి కాలేజీలో ఎంబీయే చదువుతున్న మధు కుటుంబం ఉంది.

ఇవాళ హైదరాబాద్ నుంచి నార్కొటిక్స్ బృందం నందికొట్కూరుకు చేరుకుంది. మత్తు మందు టోలుయెన్ తయారీ కేంద్రంపై దాడి చేశారు. భారీ స్థాయిలో మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ డ్రగ్స్ తయారీ రవాణాలో అంతర్ రాష్ట్ర నెట్‌వర్క్ ఉందని అనుమానిస్తున్నారు. ఈ మేరకు కీలక ఆధారాలను నార్కోటిక్స్ బృందం సేకరిస్తోంది. ఈ డ్రగ్స్ ముఠాలో స్థానికులతో పాటు బయటి వ్యక్తుల పాత్రపై కూడా ఉందని అనుమానం వ్యక్తమవుతోంది.

నార్కోటిక్ బృందం కేసు నమోదు చేసింది. లోతుగా విచారణ జరుపుతోంది. డ్రగ్స్ సరఫరా నెట్ వర్క్ పై దృష్టి సారించింది. ఈ డ్రగ్స్ కేసు కీలక మలుపులు తిరిగే అవకాశం ఉందని జనం అనుమానిస్తున్నారు. టోలుయెన్.. ఇది అసిటోన్ కంటే శక్తివంతమైంది. వేగంగా పనిచేస్తుంది. చాలా తక్కువ వ్యవధిలో పనిచేస్తుంది. 12,000 పీపీఎం టోలుయెన్‌ను 5 నిమిషాల పాటు పీల్చితే.. ఆ మత్తు శరవేగంగా మదిని కుదిపేస్తుంది. ఈ విద్యార్థి మధుకు హైదరాబాద్ ముఠాతో సంబంధం ఉంది. ప్రతినెలా ఐదుగురు హైదరాబాద్ నుంచి నందికొట్కూరు చేరుకుంటారు. వారం రోజులు టోలుయెన్ ను తయారు చేస్తారు. అనంతరం ఇంజెక్షన్ల రూపంలో నెట్ వర్క్ కు అందజేస్తున్నారు. ఈ ముఠాకు ఏపీ, తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక గ్యాంగులతో సంబంధం ఉందని నార్కోటిక్ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ కేసులో పూర్వా పరాలు వెల్లడికి అధికారులు అంగీకరించటం లేదు.

# ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ, డిసెంబర్ 16: బుధవారం జరిగే మూడో విడత పంచాయతీ ఎన్నికలను అధికారులు, సిబ్బంది పకడ్బందీగా నిర్వహించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఎన్నికల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మూడో విడత ఎన్నికలో భాగంగా దేవరకొండ డివిజన్‌లోని చందంపేట, దేవరకొండ, చింతపల్లి, గుండ్లపల్లి, నేరేడుగొమ్మ, పీఏ పల్లి, గుడిపల్లి, గుర్రంపోడు మండలాల్లో 227 గ్రామ పంచాయతీల్లో 1,603 వార్డుల్లో ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ మాట్లాడుతూ.. అన్ని గ్రామ పంచాయతీల్లో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక బలగాలను మోహరించినట్లు చెప్పారు. ఎన్నికలకు అటంకాలు కలిగించవద్దని, ప్రశాంత వాతావరణంలో పోలింగ్, కౌంటింగ్ జరిగేలా అంతా సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి, డీఎస్పీ శ్రీనివాసరావు, ఎన్నికల జోనల్ అధికారులు పాల్గొన్నారు.

# వీటితో షుగర్‌ను గణనీయంగా అదుపు చేయవచ్చు..

## షుగర్ ఉన్నవారు పాటించాల్సిన చిట్కాలు ఇవి..




హైదరాబాద్ డిసెంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );షుగర్ ఉన్నవారు పాటించాల్సిన చిట్కాలు ఇవి.. వీటితో షుగర్ ను గణనీయంగా అదుపు చేయవచ్చు.. డయాబెటిస్.. నేడు ప్రపంచ వ్యాప్తంగా అధిక శాతం మందిని భయపెడుతున్న జబ్బు ఇది. దీని కారణంగా మన దేశంలో ఏటా కొన్ని కోట్ల మంది కొత్తగా షుగర్ వ్యాధి ప్రపంచంలో అడుగు పెడుతున్నారు. డయాబెటిస్.. నేడు ప్రపంచ వ్యాప్తంగా అధిక శాతం మందిని భయపెడుతున్న జబ్బు ఇది. దీని కారణంగా మన దేశంలో ఏటా కొన్ని కోట్ల మంది కొత్తగా షుగర్ వ్యాధి ప్రపంచంలో అడుగు పెడుతున్నారు. టైప్-1, టైప్-2 ఏదైనా రెండింటి వల్ల రక్తంలో ఉన్న షుగర్ స్థాయిలు పెరుగుతాయి. అయితే ఈ రెండింటికీ ట్రీట్‌మెంట్లు కొద్దిగా వేరేగా ఉంటాయి. టైప్-1 కు ఇంజెక్షన్లు ఇస్తే, టైప్-2కు టాబ్లెట్లు ఇస్తారు. ఈ క్రమంలో ఏ తరహా షుగర్ వ్యాధి వచ్చినా దానికి వైద్యులు ఇచ్చే మందులతోపాటు పలు సూచనలు పాటిస్తే దాంతో షుగర్ గణనీయంగా అదుపులోకి వస్తుంది. షుగర్ లెవల్స్ అధికంగా ఉన్నవారు డాక్టర్లు ఇచ్చే మందులను వాడడంతోపాటు పలు సూచనలు పాటిస్తే షుగర్ ను ఎల్లప్పుడూ నియంత్రణలో ఉంచుకోవచ్చు. దీని వల్ల డయాబెటిస్ ఇబ్బంది పెట్టదు.

దాల్చిన చెక్క, వెల్లుల్లి..

దాల్చిన చెక్కకు రక్తంలోని చక్కెరను అదుపు చేసే గుణం ఉంది. ఇందులో ఇన్సులిన్ తరహా ఔషధ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలను తగ్గిస్తాయి. అయితే దాల్చిన చెక్కను ఎలా వాడాలంటే.. దీనికి చెందిన పొడిని 3 టేబుల్ స్పూన్ల మోతాదులో తీసుకుని ఒక లీటర్ నీటిలో వేసి మరిగించాలి. 20 నిమిషాల పాటు ఆ నీరు బాగా మరిగాక వచ్చే ద్రవాన్ని వడకట్టి రోజూ ఉదయం, సాయంత్రం భోజనానికి అరగంట ముందు తాగాలి. దీంతో కేవలం కొద్ది రోజుల్లోనే షుగర్ వ్యాధి అదుపులోకి వస్తుంది. అలాగే వెల్లుల్లిలో అలియం సాటివం అనే ఓ రకమైన రసాయనం సమృద్ధిగా ఉంటుంది. ఇది టైప్-2 డయాబెటిస్ వ్యాధిగ్రస్తులకు మంచిది. ఇది వారి రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలను అదుపు చేస్తుంది. నిత్యం ఉదయాన్నే పరగడుపున రెండు వెల్లుల్లి రెబ్బల్ని అలాగే పచ్చిగా తింటుంటే దాంతో షుగర్ వ్యాధి నియంత్రణలో ఉంటుంది. దయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.

కరివేపాకులు, జామ ఆకులు..

రక్తంలోని చక్కెర స్థాయిలను తగ్గించే గుణాలు కరివేపాకులోనూ ఉన్నాయి. వీటిలోని ఔషధ కారకాలు డయాబెటిస్‌ను అదుపు చేస్తాయి. నిత్యం ఉదయం, సాయంత్రం భోజనానికి అరగంట ముందుగా గుప్పెడు కరివేపాకు ఆకులను తింటుంటే దాంతో చక్కెర వ్యాధి నయం అవుతుంది. అదేవిధంగా జామ ఆకులు కొన్నింటిని తీసుకుని నీడలో ఎండబెట్టి పొడి చేసుకోవాలి. దీనికి 3 గ్రాముల జీలకర్ర పొడి కలపాలి. ఈ మిశ్రమాన్ని ఒక గ్లాస్ నీటిలో కలిపి ఆ నీటిని మరిగించాలి. అనంతరం ఆ నీరు అరగ్లాస్ అయ్యాక స్టవ్ ఆర్పి ద్రవాన్ని వడకట్టి తాగేయాలి. ఇలా చేస్తే షుగర్ వెంటనే అదుపులోకి వస్తుంది. అలాగే ఉదయాన్నే పరగడుపున 8 గ్లాసుల నీటిని తాగి గంట పాటు వాకింగ్ చేయాలి. ఇలా చేసినా షుగర్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చు.

ఇతర చిట్కాలు..


ఇక బీట్‌రూట్ దుంప, మెంతి ఆకు లేదా మెంతుల పొడి, కలబంద, వేప, తులసి వంటి మొక్కల ఆకులను ఉదయం, సాయంత్రం తింటున్నా షుగర్ వ్యాధిని అదుపులోకి తేవచ్చు. అలాగే పొడపత్రి ఆకు చూర్ణం నిత్యం ఉదయం, సాయంత్రం భోజనానికి అర గంట ముందు నీళ్లలో కలిపి తాగాలి. దీని వల్ల కూడా షుగర్ గణనీయంగా అదుపులోకి వస్తుంది. ఇలా ఆయా చిట్కాలు, సూచనలను పాటిస్తుంటే షుగర్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. డయాబెటిస్‌ను అదుపు చేయవచ్చు. ఆరోగ్యంగా జీవించవచ్చు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ కోటి సంతకాల ఉద్యమ ర్యాలీ

అమరావతి డిసెంబర్ 15 (ఎక్సం ప్రెస్ న్యూస్); : ఏపీలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాల ఉద్యమ ర్యాలీ నిర్వహించింది. గత రెండు నెలలుగా చేపట్టిన కోటి సంతకాలను అన్ని జిల్లా కేంద్రాల నుంచి తాడేపల్లి వైసీపీ కార్యాలయానికి తరలించే కార్యక్రమాన్ని నిర్వహించింది. సేకరించిన సంతకాలను రాష్ట్ర గవర్నర్‌కు అందించేందుకు ఉద్యమాన్ని నిర్వహించింది.ఇందులో భాగంగా తిరుపతిలో మాజీ మంత్రులు ఆర్కే రోజా, పెద్దిరెడ్డి రామాచంద్రారెడ్డి, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, తదితరులు ర్యాలీ నిర్వహించారు. అనంతపురంలో మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి శైలజానాథ్, తదితరులు పాల్గొన్నారు.కృష్ణా జిల్లాలో మాజీ మంత్రి పేర్ని నాని సంతకాల ప్రతులను తరలించే లారీకి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి నాయకులు చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేష్ విమానాల్లో తిరగడానికే సమయం సరిపోతుందని, ప్రభుత్వ ధనాన్ని వృథా చేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో మంజూరైన మెడికల్ కళాశాలలను ప్రభుత్వ పరంగా నిర్మాణ పనులను పూర్తి చేయకుండా ప్రైవేట్‌పరం చేసి పేదలకు వైద్యం అందకుండా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# చిన్న చిన్న రాజ్యాలను ఏకీకృతం చేసిన మహానుభావుడు సర్దార్ వల్లభాయ్ పటేల్

## -భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు



డిసెంబర్ డిసెంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా, భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు గారు బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. గౌతం రావు , బీజేపీ సీనియర్ నాయకులు చింతల రామచంద్రారెడ్డి , మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ గారు, బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి ఉ మీడియా ఇంచార్జ్ ఎన్.వి. సుభాష్ , తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా.. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు మీడియాతో మాట్లాడు తూ..... సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు దాదాపు 560కి పైగా చిన్న చిన్న రాజ్యాలను ఏకీకృతం చేసి, ఒక మహత్తరమైన భారతదేశాన్ని నిర్మించిన మహానుభావుడు.ఆ రోజుల్లో హైదరాబాద్ స్టేట్ అంటే ఈరోజు తెలంగాణ ప్రాంతంతో పాటు కొన్ని మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాలు కలిసిన ప్రాంతం.ఆ ప్రాంతమంతా భారతదేశంలో భాగమై, ఈ రోజు మనం గర్వంగా భారతీయులమని చెప్పుకుంటున్నామంటే... దానికి కారణం సర్దార్ వల్లభాయి పటేల్ గారే నన్నారు.ఆ సమయంలో నిజాం హైదరాబాద్ స్టేట్‌ను పాకిస్తాన్‌లో కలపాలని, లేదా ఒక స్వతంత్ర దేశంగా ప్రకటించుకోవాలని, ప్రయత్నాలు చేశాడు. అలాంటి పరిస్థితుల్లో ఆపరేషన్ పోలో ద్వారా నిజాంను తలవంచేలా చేసి, హైదరాబాద్ స్టేట్‌ను భారతదేశంలో అంతర్భాగం చేసిన వ్యక్తి సర్దార్ వల్లభాయి పటేల్ .ఆ రోజుల్లో భారతదేశానికి మొట్టమొదటి హోంశాఖ మంత్రిగా ఉన్న సర్దార్ పటేల్ గారిని జవహర్‌లాల్ నెహ్రూ గారు ఎదుర్కొన్నారు. రాజకీయంగా ముందుకు వెళ్లాలంటే "అవసరమైతే రాజ్యాంగాన్ని కూడా పక్కన పెట్టొచ్చు అనే వ్యాఖ్యలు చేసిన సందర్భాలు ఉన్నాయి.నెహ్రూ గారిని ఎదిరించి, రాజ్యాంగాన్ని కాపాడాలనే దృఢమైన వైఖరితో నిలబడిన నాయకుడు సర్దార్ వల్లభాయి పటేల్ అన్నారు.. అయితే, అలాంటి మహానాయకుడిని కాంగ్రెస్ పార్టీ పూర్తిగా మర్చిపోయింది.ఎవరైతే రాజ్యాంగాన్ని అవహేళన చేశారో, ఎవరైతే రాజ్యాంగాన్ని కాలరాశారో, అలాంటి వారినే ఈ రోజు కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ నేతలు గుర్తు చేసుకుంటున్నారు.రాజ్యాంగాన్ని కాలరాసిన వ్యక్తి ఇందిరా గాంధీ. ఆ రోజుల్లో ఎలక్షన్ కమిషన్‌ను కూడా వాళ్లే నియమించుకున్నారు.ఆ సమయంలో ఎలక్షన్ కమిషన్ నియామకాలపై పార్లమెంట్‌లో ఎల్.కె. అద్వాణీ గారు గారు ప్రశ్నించారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా నిర్ణయాల్లో అపోజిషన్ పాత్ర ఉండాలా లీడర్ ఆఫ్ అపోజిషన్‌కు అవకాశం ఇవ్వాలా అని అడిగితే, అవసరం లేదని కాంగ్రెస్ చెప్పింది.ఈ రోజు మళ్లీ కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగంపై మాట్లాడటం చాలా హాస్యాస్పదమైన విషయం.నిన్న ఢిల్లీలో కాంగ్రెస్ నాయకులు 'ఓట్ చోరీ' అంటూ మాట్లాడారు. ప్రియాంకా గాంధీ గారు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియాను బెదిరించే స్థాయికి వెళ్లారు. వాళ్ల పేర్లు తీసుకుని మరీ బెదిరించారు. గతంలో ప్రజలను కాల్చేస్తామని, కాల్చేయాలని కూడా మాట్లాడిన సందర్భాలున్నాయి. ఇదేనా వారి రాజ్యాంగబద్ధమైన ఆలోచన ఇంకొక వైపు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఢిల్లీలో మాట్లాడుతూ మీ అధికారం పోతుంది, మీ ఓట్లు పోతాయి, ఓట్లు పోతే ఆధార్ కార్డు పోతుందంటూ బెదిరించారు. ఓట్లు పోయేది ఎవరివి భారతీయులవి మాత్రం కాదు. అయితే పాకిస్తాన్ మీద, బంగాదేశ్ మీద ఇంత ప్రేమ ఎందుకు చొరబాటుదారుల మీద మీకు ఇంత అనురాగం ఎందుకు వాళ్ల ఓట్లు తీసేస్తే మీకు ఇబ్బంది ఏంటి.. రాజ్యాంగంలో ఎక్కడా భారతీయులు కాని వారికి ఓటర్ లిస్ట్‌లో పేరు ఉండాలనే అవకాశం లేదు. భారతీయ జనతా పార్టీ ఈ విషయానికి పూర్తిగా కట్టుబడి ఉంది.భారతదేశంలో ఉన్న నిజమైన భారతీయుల పేర్లే ఓటర్ లిస్ట్‌లో ఉండాలి. అర్హులైన వారి పేర్లు ఎప్పటికీ తొలగించబడవు.ఈ రోజు ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మహిళలు, అదేవిధంగా మైనారిటీలు అందరూ కూడా మోదీ ప్రభుత్వంలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందుతున్నారు.ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేక, ఎన్నికల్లో ఓడిపోయి, ఈ రోజు ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తోంది. కులం పేరు మీద, మతం పేరు మీద, ప్రాంతాల పేరు మీద రాజకీయాలు చేస్తోంది.దుకే ఇలాంటి రాజకీయాలు బంద్ చేయాలని కాంగ్రెస్ పార్టీని హెచ్చరిస్తున్నా మన్నా రు.. రాజ్యాంగాన్ని గౌరవించి అమలు చేసేది భారతీయ జనతా పార్టీ మాత్రమే. బిజెపి ప్రభుత్వం ఉన్నప్పుడే రాజ్యాంగం సురక్షితంగా ఉంటుంది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడే రాజ్యాంగాన్ని కాలరాశారు, రాజ్యాంగాన్ని అవమానించారు. రాజ్యాంగ సంస్థలను బలహీ నపరిచింది కాంగ్రెస్ పార్టీనే.ప్రధాని నరేంద్ర మోదీ గారిపై కాంగ్రెస్ నాయకులు చేసిన విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రజలు ఎవరి బొంద పెట్టారో ఈ దేశం చూస్తోంది.ఈరోజు కాంగ్రెస్ పార్టీకి ఒకటి రెండు రాష్ట్రాలే మిగిలాయి. అక్కడ కూడా కాంగ్రెస్ ను బొందపెట్టే సమయం వచ్చింది.ఈ భారతదేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీని పూర్తిగా బొందపెట్టే రోజు దగ్గరలోనే ఉంది. మిగిలిన రెండు రాష్ట్రాల్లో కూడా ప్రజలు కాంగ్రెస్ పార్టీని బొందపెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు.తెలంగాణ రాష్ట్రంలో జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అన్ని గెలిచాం.. ఇన్ని గెలిచామని లెక్కలేస్తున్నారు. కొన్ని చోట్ల బెదిరింపులతో గెలిచి ఉండొచ్చు. కానీ భారతీయ జనతా పార్టీని ప్రజలు గెలిపించారు.గతంలో బిజెపి కి 163 సీట్లు మాత్రమే వచ్చాయి. ఈరోజు ఇప్పటికే 600కి పైగా సర్పంచ్ స్థానాలు భారతీయ జనతా పార్టీ గెలిచింది. ఇంకో దశ ఎన్నికలు ఉన్నాయి. దాదాపు 45 వేల మందికి పైగా వార్డ్ మెంబర్లు బిజెపి తరఫున గెలిచారు.రానున్న మూడో విడత ఎన్నికల్లోనూ మరిన్ని స్థానాల్లో గెలుస్తాం. గ్రామీణ ప్రాంతాల్లో దాదాపు 300కి పైగా సీట్లు పెరుగుతాయని విశ్వసిన్నాం.గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు భారతీయ జనతా పార్టీపై నమ్మకం పెట్టివార్డ్ మెంబర్లు, సర్పంచులుగా భారతీయ జనతా పార్టీకి ఓటు వేసినందుకు ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# రాష్ట్రస్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీలకు ఎంపికైన కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ విద్యార్థిని



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 16:నేటినిజం (ప్రతినిధి): వేములవాడలో ని కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ లో నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థిని వి.భాను శ్రీ రాష్ట్రస్థాయిలో జరిగే అబాకస్ వేదిక్ మ్యాథ్స్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది

సిద్దిపేటలోని దేవి గార్డెన్స్ లో విశ్వం ఎడ్యుకేషన్ వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వేదిక్ మ్యాథ్స్, అబాకస్ పోటీలను నిర్వహించడం జరిగింది ఈ పోటీలలో వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నా రు వీరిలో అత్యుత్తమ ప్రతిభ సాధించి కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ విద్యార్థిని వి. భానుశ్రీ రాష్ట్రస్థాయి లో ఎంపిక కావడం జరిగింది.

అలాగే మూడవ తరగతి చదువుతున్న పి. మహిత, వి.ఆర్యన్ ప్రజ్వల్, రెండవ తరగతి చదువుతున్న ఎన్. శాన్వి కన్సలేషన్ ప్రైజ్ లు, సర్టిఫికెట్లు గెలుచుకున్నారు ఈ చిన్నారుల అందర్నీ కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ కరస్పాండెంట్ నరాల దేవేందర్ అభినందించారు

మా స్కూల్ కి చెందిన విద్యార్థిని రాష్ట్రస్థాయికి ఎన్నిక కావడం, మా స్కూల్ విద్యార్థులు ప్రైజ్ లు గెలుచుకోవడం మా కు ఎంతో సంతోషకరంగా ఉందని కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ ప్రిన్సిపాల్ దరక్షన్ వసుపియ సంతోషం వ్యక్తం చేశారు ఈ చిన్నారులందర్నీ కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ టీచర్స్ యాజమాన్యం ప్రశంసించింది

# దేశవ్యాప్తంగా ఉన్న టీటీడీ ఆలయాల్లో కియోస్క్ మిషన్లు

## -టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్


తిరుపతి డిసెంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : దేశవ్యాప్తంగా ఉన్న 60 టీటీడీ ఆలయాల్లో భక్తులు సులభతరంగా యూపీఐ పేమెంట్లు చేసేందుకు వీలుగా కియోస్క్ మిషన్లు , క్యూఆర్ కోడ్స్ ఏర్పాటు చేయాలని అధికారులను టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ఆదేశించారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడా రు.వెనుకబడిన ప్రాంతాల్లో టీటీడీ నిర్మించదలచిన ఆలయాలకు అవసరమైన రెండు, మూడు డిజైన్లు సిద్ధం చేయాలని సీఈని ఆదేశించారు. తద్వారా ఆయా ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణ ప్రక్రియ వేగవంతమవుతుందని తెలిపారు. తిరుపతిలోని వినాయక నగర్ వద్ద ఉన్న టీటీడీ స్టాఫ్ క్వార్టర్స్ ఆధునీకరణ పనులను త్వరితగతిన చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆ ప్రాంతంలో సీసీ కెమెరాల ఏర్పాటు పనులను కూడా వేగవంతం చేయాలన్నారు.కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లుల విషయంలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలన్నారు.శ్రీవారి ఆలయంలో ఉన్న కదిలే వంతెన మరమ్మతు పనులను వైకుంఠ ఏకాదశిలోపు పూర్తి చేయాలని సూచించారు. ముంబైలోని బాంద్రా ఆలయంలో జేఈవో, చీఫ్ ఇంజనీర్,సంబంధిత అధికారులతో క్షేత్ర స్థాయి పరిశీలన చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.కర్ణాటకలోని బెలగావిలో ఆలయం నిర్మాణం, బీహార్‌లోని పాట్నాలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయింపుపై ఆయా అధికారులతో సంప్రదించి ఆలయాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో ఘనంగా విజయ్ దివస్ వేడుకలు



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 16:నేటినిజం (ప్రతినిధి): కరీంనగర్ పట్టణంలోని స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ- టెక్నో పాఠశాలలో విజయ్ దివస్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జై జవాన్ - జై జై జవాన్, జయహో భారత్ - జయహో జవాన్ నినాదాలతో ప్రాంగణాన్ని హోరెత్తించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సమావేశానికి అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి హాజరయ్యారు.ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి అమర జవాన్ల చిత్రపటానికి ఘనంగా పుష్పాంజలి ఘటించి, త్యాగాలను స్మరించుకుని నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైనికుల వల్లనే నేడు మన భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నదని, దేశ ప్రజలకు ఎల్లప్పుడూ రక్షణ కల్పించేది వారేనని చాటి చెప్పారు. విజయ్ దివస్ అనగానే అందరికీ స్ఫూర్తి వస్తుందని, సైనికుల యొక్క త్యాగాలు స్ఫూర్తి నింపుతుందని తెలిపారు. పాకిస్తాన్ చెరలో బందిగా ఉన్నటువంటి బంగ్లాదేశ్ కు విముక్తి పొందినటువంటి రోజు అని, సైనికులందరికీ పౌరులందరికీ గొప్ప రోజని వారు చెప్పారు. 1970లో కరడు కట్టిన పాకిస్తాన్ పై భారత్ సాధించిన అపూర్వ విషయం ఒకటి గుర్తు వస్తుందని ఆ విజయంతో బంగ్లాదేశ్ ఆవిర్భవించిందని, భారత అమర జవాన్ త్యాగాలు పునాదులపై బంగ్లాదేశ్ పుట్టిందని విజయ్ దివస్ భారత చరిత్రలో సువర్ణఅక్షరాలతో లిఖించబడినదని గుర్తు చేశారు. భీకరంగా జరిగినటువంటి యుద్ధంలో పాక్ సైన్యం భారత్ ముందు యుద్ధం చేయులేక చేతులెత్తేసిందని చెప్పారు. ఈ సంవత్సరం 54 విజయ్ దివస్ గా జరుపుకుంటున్నామని, ప్రతి ఒక్కరు వీర సైనికులను స్ఫూర్తిగా తీసుకోవాలని దేశానికి రక్షణ కవచంగా ఉండాలని కోరారు. తూర్పు పాకిస్తాన్ ప్రజలు వారిని విముక్తి చేయాలని అనేకమార్లు విన్నవించారని, వేడుకున్నారని చెప్పారు. వారి యొక్క దయనీయ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని భారత్ పాకిస్తాన్ సైన్యంతో పోరాడి బంగ్లాదేశ్ ను విముక్తి చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఫోరం రూరల్ అధ్యక్షులుగా సామ తిరుపతిరెడ్డి



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 16:నేటినిజం (ప్రతినిధి): వేములవాడ రూరల్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా సామ తిరుపతిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయాడు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# నాయీ బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 16:నేటినిజం (ప్రతినిధి): వేములవాడ పట్టణ శాఖ నాయీ బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు.

అధ్యక్షులుగా జనగామ కనుకసేను నాయీ, ఉపాధ్యక్షులుగా ఎలగందుల దేవయ్య నాయీ, గౌరవ అధ్యక్షులుగా సాగరం దేవదాసు, ప్రధాన కార్యదర్శులుగా జనగామ మల్లికార్జున్, కోశాధికారిగా జనగామ ఓంకార్,సహాయ కార్యదర్శిగా ఎలగందుల రమేష్ , గౌరవ సలహాదారుగా జనగామ తిరుమల్, శ్రీనివాస్ నాయీ లను ఎన్నుకున్నారు. సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని నూతన కార్యవర్గం పేర్కొంది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు అభినందించారు






Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com